REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 25-7-58 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 30 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 30

ఆంధ్రరాజకీయాలలో ఐక్యతను పునః స్థాపితం చేయుటకు ఢిల్లీలో వున్నతస్థాయిలో ప్రయత్నం?

హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

సర్దార్ పటేల్ అనంతరం, అయనలా నిర్మొగమాటంగా, ఉన్నది ఉన్నట్టుగా, నిష్కర్షగా, అర్థరహితమైన ఆదర్శాలు, సిద్ధాంతాల మాయాపదజాలం లేకుండా, నిష్పష్టభాషలో మాట్లాడగల వ్యక్తి శ్రీ మొరార్జీదేశాయి. అందుకతగ్గ వ్యక్తిత్వం, వ్యక్తిగత చరిత్ర ఆయనకువున్నాయి. అయితే ఇలా మాట్లాడగలవ్యక్తి లేనందువనే కాంగ్రెసుసంస్థ ఇంత పతనావస్థకు దిగజారిందని చెప్పలేముకాబట్టి, కేంద్ర కాంగ్రెసు కార్యవర్గంలోను, మంత్రివర్గంలోను ప్రముఖస్థానంలోవుల ఒకవ్యక్తి అలా మాట్లాడినందువల్ల, ప్రదేశ కాంగ్రెసు సంఘాల్లో "మెజారిటీ" నాయకుల నిరంకుశత్వం, స్వపక్షపాతములకు తాత్కాలికమైన ఆటంకాలు ఏర్పడవచ్చును.

ఈ నెల 19 వ తేదీన మొరార్జీభాయి గాంధీభవనంలో కాంగ్రెసు నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చిన నూరునిమిషాల ప్రసంగం, అక్కడవున్నవారిలో ఎంతమందికి అర్థమైందో కాని, అర్థమైనవారికి ఏ మాత్రం రుచించదని చెప్పవచ్చు. కాంగ్రెసు నాయకుల్లో యదార్థాలనువిని సహించే శక్తి ఏనాడో నశించింది. అందుకు నిదర్శనంగా, మొరార్జీదేశాయి ప్రసంగించి వెళ్ళిన అనంతరం ముఖ్యమంత్రి "జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో నేను గట్టిగామాట్లాడినందున కేంద్ర ఆర్థికమంత్రి ఆవిధంగా ప్రసంగించారు" అని చేసిన వ్యాఖ్యను తీసుకోవచ్చు.

పస్పెండు చేసిందనీ, పార్టీ ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు పీలుల రెడ్డి ఒప్పుకున్నారనీ, రనికూడా తెలుస్తుంది. ఢిల్లీ చర్చలలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఆచార్య రంగా ప్రభృతులుకూడా పాల్గొంటారని తెలుస్తుంది. ఇలాంటి చర్చలకు సిద్ధంగా వుండమని మొరార్జీదేశాయి, చెన్నారెడ్డికి

డాక్టరు చెన్నారెడ్డికి శ్రీ ఢేబర్ ఆహ్వానం

మొరార్జీదేశాయి ప్రసంగిస్తున్నప్పుడు విలేకరులంతా వున్నారు. ఆయన ప్రసంగం, మంత్రులకు, ప్రదేశ నాయకులకు అనుకూలంగా పరిణమిస్తున్నట్టు కనపడేసరికి, సమాచారమంత్రి శ్రీవి. బి. రాజాగారు, విలేకరుల దగ్గరకు చేరి నోట్సుతీసుకోవద్దన్నారు. ప్రసంగమైన తరువాత మంత్రిగారి ఆమోదం పొందిన విధంగా విలేకరులు తమ రిపోర్టులను కాకాని వెంకటరత్నం చేసిననేరం స్పష్టంగా కనపడుతున్నదనీ, వారిమీద చర్య తీసుకోనట్లైతే, సంస్థ క్రమశిక్షణ పడిపోతుందని చెప్పారట. వీటన్నింటికీ మొరార్జీదేశాయి ఒకే మాట చెప్పారట. "నాకు కూడా ఆంధ్రరాజకీయాలగురించి కాస్త తెలుసు" అని ఆయన అన్నారట.

చెప్పారనికూడా తెలుస్తోంది. ఈ విధంగా ఆంధ్రరాజకీయాల్లో ఐక్యతను పునః స్థాపితంచేసేటందుకు ఢిల్లీలో అత్యున్నతస్థాయిలో ప్రయత్నం జరుగుతుందనీ 1962 లో 1952 నాటి చరిత్ర పునరావృతం కాకుండా వుండాలని కాంగ్రెసు అధిష్టానవర్గం కృతనిశ్చయంతో వుందని తెలుస్తోంది.

అధికారవర్గంవారికి మొరార్జీ హెచ్చరిక

పంపవలసివచ్చింది. అసలు ప్రసంగంలో ఆయన సంస్థనుంచి కొందరిని తరిమివేయాలని అధికారవర్గంవారు చేసే యత్నాలను తీవ్రంగా విమర్శించారు. 'ఇలామీరు ఇవాళ కొందరిని తరిమివేస్తే, మరికొందరు మిమ్మల్ని రేపు తరిమివేస్తారు. ఇలాంటి తగవులాటతో కాంగ్రెసుసంస్థ నాశనమై, దేశంలో ప్రజాస్వామికోద్యమమే దెబ్బతింటుంద'ని హెచ్చరించారు. అధికవోట్లతో ఎన్నికైన నాయకుడు, పార్టీలో అందరికీ నాయకుడుగా వ్యవహరించాలి. తనని బలపరిచినవారిని బలపరచని వారినికూడా సమానంగా చూడాలి. అప్పుడే పార్టీలో అసంతృప్తి, పోటీ, విద్వేషాలు ఏర్పడడానికి అవకాశముండదని, ముఖ్యమంత్రి సమక్షంలో, పిడతల రంగారెడ్డిగారు వింటూవుండగా కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి, ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుడు, మొరార్జీభాయిని తరువాత కలుసుకొని, వారు తమనుగురించి ప్రత్యేకించి ఆన్నారని, తామందరికీ తెలిసి తేయుటం లేదని పంజాయిషీ చెప్పుకున్నారట. అప్పన్నను అధిష్టానవర్గానికి

ఇవి ఇలా ఉండగా ఢిల్లీకి రావలసిందని డాక్టర్ చెన్నారెడ్డికి కాంగ్రెసు అధ్యక్షుడు ఉత్తరం వ్రాశారని తెలుస్తున్నది. డాక్టర్ చెన్నారెడ్డి వచ్చేనెల ఢిల్లీ వెళ్తా

(22-7-58)

తిరుపతిలో త్రిమూర్తుల సమావేశ ప్రాధాన్యం?

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు, శ్రీ కళా వెంకట్రావుగారలు తిరుపతిలో చేరివున్నారు. ఈ ఆంధ్ర కాంగ్రెస్ అధికార ముఖ్యుల సమావేశ ప్రాధాన్యతేమిటా అని రాజకీయ పరిశీలకులు వూహాగానాలు జేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారినిగూడా తిరుపతికి రమ్మని టెలిఫోన్ చేసిన దానినిబట్టి, బహుశా పి. సి. మంత్రిత్వ విషయమై ఆలోచనేమైనాజరుగుతుందా అని వూహించదగియున్నది. అల్లూరిలో "ప్రసన్నత" కనుపించుందని నెల్లూరు స్టేషన్‌లో వారిని చూచినవారు చెప్తున్నారు.

నిర్మల స్పెషల్ ★★★

కాఫీ పొడి - వక్క పొడి

★ కాఫీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు



లంకా దహనము

(గతసంచిక తరువాయి)

రావణాసురుని ఆజ్ఞనుగొని రాక్షసభటులు హనుమంతుని వెలుపలికిఁ గొనివచ్చి ఆ హనుమంతుని తోఁకకు చినిఁగిన గుడ్డపేలికలు దట్టముగా చుట్టుచుండ నా వానరుఁడు తన వాలము మఱింత దీర్ఘముగా పొడిగింపఁ దొడంగెను. రాక్షసు లావిధముగా అనేకవిధములగు గుడ్డపేలికలను మారుతి వాలమునకు చుట్టి దానిని బాగుగా నూనెలో తడిపి నిప్పంటించిరి. బాలభాస్కరుని పగిది వెలుఁగొందు మోముకలిగిన హనుమంతుని తోఁక అఖండ జ్యోతివలె మండుచుండెను. అట్లా రక్కసులు వాయునందనుని త్రాళ్ళతో బంధించి, తోఁకకు నిప్పంటించి ఉల్లాసముతో గంతులిడుచు శంఖభేరీవాద్యముల దృఢముగా మ్రోఁగించుచు, చప్పట్లుకొట్టుచు, బెట్టిదంపుఁ గేకింతలు చేయుచు లంకాపురిలోని రాజవీధులలో నన్ని రాజమార్గములందు, చిన్న సందుగొందులందు ఊరేగించిరి. అట్లు వారు హనుమంతుని వీధులవెంటఁ ద్రిప్పుచుండ రాక్షసస్త్రీలు, పురుషులు, బాలబాలికలు గుంపులు గుంపులుగాచేరి, "ఇదిగో! లంకఁజొచ్చిన దొంగకోఁతి! ఇదుగో! చారుఁడు" అని బిగ్గఱగా పలుకుచు హనుమంతుని దూషించుచు హేళనచేయుచుండిరి.

అప్పుడశోకవనమున సీతకు కావలియుండు రాక్షసస్త్రీలు సీతతో, "ఓ సీతా! చూచితివా! నీతో రహస్యముగా మంతనములు గావించిన ఎఱ్ఱమూతికోఁతికి తోఁకకు చింపి గుడ్డపేలికలు కట్టి దానిని నూనెలో తడిపి నిప్పంటించి ఊరంతట వీధివీధులఁ ద్రిప్పుచు నా వానరుని ఊరేగించుచున్నారు. వాని తోఁక తగులఁబడిపోవుచున్నది చూడుము" అని హేళనగాచెప్పి పకపక నవ్వుచుండిరి. అంత సీత మిక్కిలి దిగులుచెంది వెంటనే అగ్నిహోత్రుని తలఁచి, "ఓ అగ్నిదేవా! నా పాతివ్రత్యముండెనేని, నే నొనర్చిన తపస్సుకు శక్తియుండెనేని, నేను సద్గుణవంతురాలనైతినేని హనుమంతునియెడ చల్లనివాఁడ వగుము. అతనిని దహింపవలదు" అని ప్రార్థించెను. హనుమంతుఁడు తన్ను రక్కసులు బాదుచు, దూషించుచు వీధులఁ ద్రిప్పుచు హింసించుచున్నను ఓర్పుతోడ సహించి లంకాపురమునన్న ప్రతిప్రాంతమును చక్కఁగా పరికించి వీక్షింపఁదొడఁగెను. స్త్రీలు, పసివాండ్రు హేళన చేయుటకుఁగాను రాక్షసభటులు మారుతిని అన్ని వీధులవెంటను నగరము నలుమూలలం ద్రిప్పిరి. మారుతియు బంధీకృతుఁడైనట్లు నటించుచు నూపముతోడ జయింపశక్యముకాని ఆ లంకాపుర రహస్యస్థలముల నన్నిటిని తాను యుద్ధమునకు వీలుగానుండుటకు ఆమూలాగ్రము పరిశీలించెను.

తోఁకయందు నిప్పు ప్రజ్వరిల్లి మంటలు లేగుచున్నను తనకేమాత్రము సెగ కలగకుండుటను గాంచి హనుమంతుఁడు ఆశ్చర్యచకితుఁడై, "ఆహా! ఏమి అద్భుతము! నా తోఁకకు నూనెలోతడిపి కట్టిన పేలికలు విపరీతముగా మండుచున్నను నాకేలాటి బాధయు లేక తోఁకయందు మంచుగడ్డ పెట్టినట్లు చల్లఁగానున్నది. రాముని కార్యనిమగ్నుఁడనై యున్న నాయందు అగ్నిహోత్రుఁడు సహితము కటాక్షించుచున్నాఁడు. ఇదంతయు రామప్రభావము! ఆనాఁడు సముద్రగర్భము నుండి మైనాక పర్వతరాజము పైకిలేచి నిలుచఁబడి నన్నాదరించి తోడ్పడెదుగదా? అట్లే ఈనాఁడు అగ్నిహోత్రుఁడు నాయందు దయాళుఁడై నన్ను దహింపక తోడ్పడుచున్నాఁడు. నాతండ్రి వాయుదేవుని తోడి చెలిమిచేతను నన్నగ్ని కాల్చివేయకున్నాఁడు కాఁబోలు! ఏది యెట్లున్నను ఇదంతయు సీతారాముల కరుణ, నా తండ్రి చెలిమి కారణములు," అని తలపోసి తన కాకస్మికముగా నబ్బిన ఈ మాహాత్మ్యమును సమయోచితముగా ప్రయోగింపవలెనని యోచించి వెంటనే తన శరీరమును సూక్ష్మరూపముగా కుంచించి తన్ను బంధించిన త్రాళ్లను విడిలించివేసి వెనువెంటనే పర్వతాకారుఁడువలె మఱల తన దేహ పరిమాణమును పెంపొందించి మండుచున్న తోఁకతో దాఁపుననున్న ఎత్తైన గోపురము నధిరోహించి గోపురద్వారముననున్న నొక ఇనుప స్తంభము నూడఁబెఱికి దానిని గిరగిరఁద్రిప్పుచు అచ్చటగల రక్షకభటులకెల్లరకు భీతిపుట్టించెను.

అట్లు ఉగ్రమూర్తియైన హనుమంతుఁడు ఉజ్జ్వలముగా మండుచున్న తోఁకతో రాక్షసుల భవనము నెల్ల నొకదానిపైనుండి మఱియొక దానిపై ఎగిరి దుముకుచు అన్ని భవనములకు నిప్పుముట్టించెను. భవనములను, ఇండ్లను తగులఁబెట్టుచున్న అగ్నికి వాయువు తోడై హోరున వీచుచుండ లంకాపురమంతయు మహోన్నతమైన మంటలు చెలరేగెను. రాక్షసుల గృహములన్నియు తగులఁబడి నేలకూలి బూడిదయగుచుండ రక్కసులు, వారిస్త్రీలు, బిడ్డలు గగ్గోలుపెట్టుచు భీతితో నల్లకల్లోలముగ నిటునటు పరుగిడుచు, "అక్కటా! అగ్నిహోత్రుఁడే ఈ కోఁతిరూపమున మనపురిఁ జొచ్చెను" అని కొందఱు "లేదు, లేదు, యముఁడే మన పాలిటికి కోఁతిరూపమున వచ్చెను," అని మఱికొందఱు బిగ్గరగా ఏడ్చుచు మండుచున్న ఇండ్లు వెలువడుచుండిరి. ఆ విధముగా లంకానగరమంతయు దగ్ధమగుచుండ హనుమంతుఁడు మహోన్నతమైన త్రికూటపర్వతము నధిరోహించి లంకను దహించుచున్న అగ్నిజ్వాలలనుజూచి తానొనర్చిన ఘనకార్యమునకు కడుంగడు తృప్తి చెంది స్తిమితుఁడయ్యెను. అశోకవనభంగము, రాక్షససంహారము, గృహదహనమును జయప్రదము గావించిన వాయునందనుఁ గాంచి సకల భూతములు ప్రీతితోడ శ్లాఘించిరి. లంకాపురము నెల్ల దహించిన హనుమంతుఁడంత జయోత్సాహముతోడ మండుచున్న తన తోఁకను సముద్రమున ముంచి చల్లార్చెను.

అట్లు తోఁకనున్న అగ్నిహోత్రుని శాంతిపఱచి హనుమంతుఁడు సముద్రతీరమున చేరి లంకాపురమును చూడఁగా నతనికి అకస్మాత్తుగా భయముపుట్టెను. భరింపరాని దుఃఖముకలిగెను. తనపై తనకే ఏవగింపుకలిగి ఇట్లు తలంచెను. "అక్కటా! నేనింత నీచకార్యము నొనర్చితిని! ఆగ్రహావేశమున ఎంత తెలివితక్కువ వాఁడనైతిని! ఏ మహాత్ములు మండుచున్న అగ్నిని నీటితో చల్లార్చునట్లు తమకు రేకెత్తిన కోపము బుద్ధిబలముతో నణఁచుకొందురో అట్టి శ్రేష్ఠులు ధన్యాత్ములు. క్రుద్ధుఁడైన ఏ సామాన్యమానవుఁడు పాపము సేయకుండును? కోపిష్ఠి గురువులను సహితము సంహరించును. కోపవంతుఁడు పరుషపు మాటలతో సాధువులను తూలనాడును. కోపము వచ్చినవారికి ఇది చెప్పవచ్చును ఇది చెప్పరాదను విచక్షణాజ్ఞానము శూన్యమగును. కోపవంతునికి చేయరానిపని యొక్కటియు లేదు; చెప్పరాని మాట ఒక్కటియు లేదు. పాము ఎప్పటికప్పుడు ప్రాఁతకుబుసమును ఎట్లువిడిచిపెట్టునో అట్లే బుద్ధిమంతుఁడైన మానవుఁడు తనకు కోపము కలుగునప్పుడు దానినోర్పుతో నణఁచుకొనునో వాఁడే పురుషశ్రేష్ఠుడు. ఎవనికైనను ఎంతశక్తియున్నను, ఎంతనేర్పరితనమున్నను, ఎంతఘనతయున్నను వాఁడు కోపమువచ్చినపుడు తనమనస్సును స్వాధీనము చేసికొనక పోయిన ఏమిప్రయోజనము?

"జానకి ఇచ్చటనున్న సంగతిమఱచి నేను పాపిష్ఠినై, బుద్ధిహీనుఁడనై లంకాపురమున చిచ్చుపెట్టితిని. నేను రగిల్చిన ఈ అగ్నిజ్వాలలలో సీతాదేవియు తప్పక దహింపఁబడియుండును. నేనిప్పుడు స్వామి వధముగావించిన పాపాత్ముఁడనైతిని. నా కోపకారణమువలన నా కార్యమంతయు సర్వనాశనమయ్యెను. నా పంకమంతయు బూడిదయయ్యెను. నా ప్రయత్నమంతయు వ్యర్థమయ్యెను. నేను లంకాదహనముచేయుచు సీతరక్షణము గావింపకుంటినే! అక్కటా! నావంటిమూర్ఖుఁడు, నావంటి పాపాత్ముఁడు మఱియొకఁడీ ప్రపంచమునందు లేఁడు. రాక్షసులయందు నాకుకలిగిన ఆగ్రహము సీతమరణముతో ముగిసెను కదా. ముల్లోకములందును వానరస్వభావము చపలమని ప్రసిద్ధికెక్కనుకదా! అందులకే మా చేష్టలను చపలకోఁతిచేష్టలని హేళన గావింతురు. అట్టి చపలగుణము కలిగిన నేను కార్యమునంతయు వినాశనము గావించితిని. అహా! ఎంత దౌర్భాగ్యుఁడను! కార్యమంతయు చెడఁగొట్టిన నేను ప్రాణములతో ఏ తీరున రామలక్ష్మణ సుగ్రీవాదులను చూడఁగలను? కాన నేనొనర్చిన ఈ అజ్ఞానబుద్ధిహీనమైన కార్యమునకు నేనిచ్చటనే ఇప్పుడే ప్రాణముల దీసికొనెదను" అని హనుమంతుఁడు వగచుచుండ నతనికి అకస్మాత్తుగా ఆకాశవాణి వినఁబడెను. చారణులు, యక్షులు ఆకాశమునఁగూడి అమితోత్సాహముతో, "ఓహో! ఏమి అద్భుతము! హనుమంతుని పరాక్రమము కీర్తింపఁదగినది. లంకాపురమంతయు దగ్ధమగుచున్నను సీతయుండు ప్రదేశమాత్రము దహింపబడకయున్నది. ఏమిమహిమ!" అని ఆశ్చర్యమొంది పలికిరి.

ఆకాశమునుండి వినవచ్చుచుండిన అమృతవాక్కులువిని హనుమంతుఁడమందానందము పొంది "ఆహా! వైదేహి తపఃప్రభావముచే రక్షింపఁబడియుండెను. ఆదేవి పాతివ్రత్య ప్రభావమువలనను, పుణ్యవిశేషముచేతను నన్నుకూడ అగ్నిదహింపకుండ రక్షించెను. పతివ్రతాశిరోమణియైన నాదేవిని అగ్నిహోత్రుఁడెట్లు కాల్చఁగలఁడు? అగ్నిహోత్రుఁడు సహితము మహాసాధ్వీమణియైన నాదేవి నెట్లు పూజింపకయుండును? అదియునుగాక అగ్నిని అగ్నిదహింపగలదే? సీతాదేవి తనపాతివ్రత్య మహిమచేత అగ్నినికూడ దహింపఁగలదు. నే ముట్టించినఅగ్ని సీతాదేవి సమీపముకూడ చేరలేదు. ఇదంతయు మహాత్ముఁడైన రామకార్యార్థమే కదా? ఆనాఁడు నాకు సముద్రుఁడు, మైనాకుఁడు తోడ్పడలేదే?" అని సీతాదేవి ధర్మప్రభావమును, పాతివ్రత్య మహిమను కొనియాడెను. సీత జీవించియున్నదని తెలియఁగానే హనుమంతుఁడు మఱల సీతాదేవిని ప్రత్యక్షముగా దర్శనముచేసికొని మఱలిపోవలెనని తలచి తిన్నగా అశోకవనమునకు పఱలి శింశుపావృక్షముక్రింద కూర్చొనియున్న వైదేహిఁగాంచి పరమానందమునొంది పాదములకు మ్రొక్కి అంజలిఘటించి, "తల్లీ! దైవకృపవలన నీకేమియు హానికలుగక క్షేమముగానుండుటను గాంచుచున్నాను. ఇదంతయు నీపాతివ్రత్యమహిమ! నా అదృష్టము. నేను తిరిగిపోవుటకు నాకు సెలవొసంగుము. దేవీ!" అని వేఁడుకొనెను.

అంత జానకి హనుమంతునకు "హనుమా! నీవు నిక్కముగా మహావీరుఁడవు. నీ ఒక్కండవే రాక్షససంహారముచేసి నన్నుఁగొంపోవు కార్యమును సాధింపఁగలవు. కాని నీ వట్లొనర్చిన రామునికీయశమ్ము చేకూఱదు. వెంటనే నా రాముఁడిట కేతెంచి, రాక్షసవధము గావించి నన్ను పరిగ్రహించునట్లు చూడుము. నాయనా, నీ ఒక్కఁడవే ఈకార్యమును సాధింప దక్షుండవు" అని చెప్పఁగా మారుతి, "అమ్మా! నీవిక శంకింపవలదు. రామలక్ష్మణ సుగ్రీవులు అపారమైన వానరసైన్యముతోడ త్వరలో నిటకేతెంచి రావణుని వధమొనర్చి రాక్షసవంశ నిర్మూలనము గావించి నీ శోకము మాన్పఁగలరు. దైవము నీకు మేలుసేయుగాక!" అని ఓదార్చి వైదేహి సెలవుగైకొని ప్రయాణసన్నద్ధుఁడై సముద్రతీరమునకేతెంచి, అరిష్టమను పర్వతము నధిరోహించి తన దేహమును గంభీరముగా విజృంభింపఁజేసి ఆ పర్వతరాజమును తన కాళ్లతాఁకిడిచే గడగడ వణకించి సముద్రమును దాటఁబూని ఆకాశమున కెగసెను.

—— (సశేషము)

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, [illegible] - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 [illegible]
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల వీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

భావికమతాలకుమాత్రమే పరిమితి పెట్టండి!

రైతులవాదం రాష్ట్రపతికి బాగవచ్చిందన్న శ్రీ రామచంద్రారెడ్డి

నెల్లూరులో రైతుల సమావేశం

ప్రభుత్వం వుద్దేశించిన మిగులు భూముల వంపకము, ఆధికోత్పత్తిలక్ష్యాలు ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణల బిల్లువల్ల నెరవేరడంలేదు కాబట్టి విరమించుకోవలసిందని;

భూసంస్కరణలలో భాగంగా గరిష్ట పరిమితులు నిర్ణయించవలసి వచ్చే యెడల; ఉత్తరప్రదేశ్, బీహారు, పంజాబు వగైరా రాష్ట్రాలలోవలె భావి కమతాలకుమాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగూడా పరిమితులు నిర్ణయించవలెనని; ఆ పరిమితి గూడా యితర రంగాలతో సమానంగా వుండవలెనని; రాష్ట్రంలో లభ్యంకాగల వ్యవసాయ యోగ్యమైన 43 లక్షల ఎకరాల భూమిని భూములు లేని పేదవారికి పంచి, వాటి మరమ్మత్తులు, నీటిసౌకర్యం వగైరాలకు ధనసహాయం చేయవలెనని ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ, 22 తేది, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన నెల్లూరులో జరిగిన రైతుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

అఖిలభారత వ్యవసాయసమాఖ్య అధ్వర్యమున యీసభ జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారిని, వెనుబోలు వెంకటాద్రిరెడ్డిగారు కోరారు.

సమావేశానికి పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు కేశాల లక్ష్మీనరసారెడ్డి, ఆంజనేయులు; జిల్లాలోని ప్రముఖరైతులు హాజరయ్యారు.

అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డిగారు గత ఆక్టోబరులో దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ను కలసుకోవడం మొదలు సెప్రూ, ప్రణాళికాసంఘ సభ్యులవద్దకు రాయబారం, మద్రాసు వెంగళరావు రాజమండ్రి సభలు, నేటివరకు రైతులపక్షంగా జరిగిన కృషిని సమీక్షించారు.

బిల్లులోని ముఖ్యాంశాలు: ముఖ్యమంత్రి వివరణ

మంత్రివర్గంలో రైతుల పక్షంగా వాదిస్తుండిన తిమ్మారెడ్డిగారిని ఆట్లా మాట్లాడవద్దని కాంగ్రెస్ అగ్రనాయకులు హెచ్చరికచేశారని, ముఖ్యమంత్రి ద్వారాకూడా వారు వుందలింపబడ్డారని, యిక రైతుల విషయం మాట్లాడే దిక్కులేకుండా పోయిందని, యివ్వడైనా రైతులు ఏకమై పరిస్థితిపుటించకుంటే చిక్కులలో పడిపోతారని శ్రీ రామచంద్రారెడ్డిగారు హెచ్చరించారు.

ముఖ్యమంత్రి చెప్పారట

- పిల్లల పేరుతో తండ్రి వ్రాసినవి; తల్లి దండ్రులు కుమార్తెలకు వ్రాసినవి పరిమితి క్రిందకు రావు-
- భర్త భార్య పేరుతో వ్రాసినవి చెల్లవు
- పశువుల బీళ్లవిషయం సెలక్టుకమిటీలో మార్పుకు అవకాశముంటుంది-

సమాఖ్యాన్నికనపరచారని, కాని వారుఏమీ చేయలేరని శ్రీ రామచంద్రారెడ్డిగారన్నారు. భూసంస్కరణలకు సంబంధించి నిజమైన పరిస్థితులు రాజేంద్రప్రసాదుగారికి తెలియదని, గరిష్ట ప్రమాణాన్ని పెంచి రైతులకు సహాయపడుతున్నట్లు, మనిబ్లంనుబట్టి వారు భావించారని; కాని హైదరాబాదులో ముఖ్యమంత్రి నిష్టల పుత్రద్రవంపల్ల ఆవాటి ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు గరిష్ట పరిమితి ఆవాడు అంత తక్కువగా నిర్ణయించవలసి వచ్చిందని, రూ. 3600 లంగా వున్న ఆ పరిమితిని యివ్వడు పెంచుతున్నారని, అది తెలంగాణావారికి వుపయోగమేనని; కాని ఆంధ్రలో యిప్పటికి పరిమితంటూ లేదని, కష్టపడి చేసుకొనే భూములు తీసుకుంటున్నారని, యిది ఆంధ్రకు నష్టదాయకమని కాను చెప్పానని, అదివిని రాజేంద్రప్రసాదుగారు చాల పశ్చాత్తాపపడ్డారని శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు.

రైతులకు జరుగుతున్న అన్యాయం వారి మనసుకువచ్చుటకు కానొకవుదాహరణచెప్పానని, 25 వేలంఆదాయమొచ్చే 5 ఎకరాలద్రాక్ష తోటల భూమిలో, 5 వేలం ఆదాయానికి పరిహారమే ఒక్క ఎకరామాత్రం మిగిల్చి, తక్కిన వది పెరుకోకపోవడం ఎంతఅన్యాయంగా వుంటుందో; భూపతివుండి, వ్యవసాయం చేయుటకు వుత్సాహమున్న రైతువద్ద భూమి తీసుకోవడం అంతే న్యాయంగా వుంటుందని కాను చెప్పానని, ఆవాదం రాష్ట్రపతికి వచ్చిందని, వారు పరిహసిస్తూ రైతువారని రామచంద్రారెడ్డిగారు వుద్ఘాటించారు.

భూసంస్కరణల బిల్లు ప్రకటింపబడినతోటే కాను హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కలసుకొని, బిల్లులోని కొన్ని ముఖ్యాంశాలపై వారి వివరణ కోరానని—

(1) తండ్రి పిల్లలకు వ్రాసియిచ్చింది పరిమితిక్రిందకు రాదని, వారికే వుంటుందని, యిప్పటికి వ్రాసుకొనివారు యిప్పుడైనా వ్రాసుకోవచ్చునని, బిల్లు చట్టమయ్యేవరకు వ్రాసుకోవచ్చునన్నచో చెల్లుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారని; అందువల్ల అతిగ్రత్తగా వున్నవారు జాగ్రత్తపడే అవకాశం యిప్పటికీ వున్నదనీ—

(2) తల్లిదండ్రులు కుమార్తెలకు వ్రాసియిస్తే అట్టిభూములు గరిష్టపరిమితి క్రిందకురావని; భర్త భార్యకు వ్రాసినవి మాత్రం చెల్లదని సంజీవరెడ్డిగారు చెప్పారని—

(3) పశువులబీళ్లకు సంబంధించి తనకు చాలమంది చెప్పారని, రాయలసీమలోని పరిస్థితులవల్ల వీటిని మినహాయించడం సాధ్యపడదేదని, రైతులు ఆందోళనచేసి చెప్పకుంటే సెలక్టు కమిటీలో మార్పుచేసే వీలుంటుదని ముఖ్యమంత్రిగారు చెప్పారని— శ్రీ రామచంద్రారెడ్డిగారు చెల్లడించారు.

గరిష్టపరిమితి నిర్ణయం: రైతులకు అన్యాయం

మంత్రివర్గం పాతధోరణి మానలేదని, గరిష్టప్రమాణం ఏవిధంగా నిర్ణయించబోయేది తెలియడంలేదని, గత మూడు ఫసలీల తంటల ఆదాయాన్నిబట్టి నిర్ణయిస్తే రైతులకు అన్యాయం జరుగుతుందని, యిదివరకు ఎకరాకు ఒకటి పుట్టి పండించిన రైతు, రసాయనిక ఎరువులు

పశువుల బీళ్లపైనా పరిమితి

పెట్టండి మినహాయించండి

వాడి యిప్పుడు రెండుపుట్లు పండిస్తున్నాడని, అందువల్ల యిదివరకు రెండు ఎకరాలుగా చేసేది యిప్పుడొక ఎకరామాత్రమే వస్తుందని శ్రీ రామచంద్రారెడ్డిగారన్నారు. దీనివల్ల రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.

రాజేంద్రప్రసాద్‌కు మనవాదం నచ్చింది

కాను హైదరాబాదులో 17 తేది రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాదును కలసుకొన్నవిషయం ప్రస్తావించి, వారు రైతుల వాదంపట్ల చాలా

లోని ముస్తరు పథ్యులలో భేబరుకు భూముల విషయంలో అనుభవమున్నదా లేదా అనే విషయం తనకు తెలియదని; మొరార్జీ, పంతు గారలు బొంబాయి, ఉత్తరప్రదేశ్‌లకు ముఖ్యమంత్రులుగా వున్నవారు కాబట్టి అనుభవపరులుగా వుంటారని, ఆ రెండు రాష్ట్రాలలో ప్రస్తుతపు కమతాలకు గరిష్టపరిమితి పెట్టదలచుకోలేదని; ఇక ఏర్పడబోయే కమతాలకు మాత్రం పరిమితి నిర్ణయిస్తూ కానసంచేశారని, కావున వారియొద్దతో ఆంధ్రవిషయం పంచుకొనవలసినదిగా కాను రాజేంద్రప్రసాదుగారిని కోరానని, వారు సానుకూలంగానే మాట్లాడగలరని చెప్పారని రామచంద్రారెడ్డిగారు చెల్లడించారు.

మట్టితో సంబంధించినవారిలో మాంద్యమెక్కువ

రైతులలోని అనైక్యతనుగూర్చి రామచంద్రా

—కొన 10-వ పేజీలో

కోర్టుల కైనాపోయి రైతు హక్కులు కాపాడాలని సూచన

భూసంస్కరణల బిల్లు ప్రకటింపబడినతోటే కాను హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కలసుకొని, బిల్లులోని కొన్ని ముఖ్యాంశాలపై వారి వివరణ కోరానని—

(1) తండ్రి పిల్లలకు వ్రాసియిచ్చింది పరిమితిక్రిందకు రాదని, వారికే వుంటుందని, యిప్పటికి వ్రాసుకొనివారు యిప్పుడైనా వ్రాసుకోవచ్చునని, బిల్లు చట్టమయ్యేవరకు వ్రాసుకోవచ్చునన్నచో చెల్లుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారని; అందువల్ల అతిగ్రత్తగా

ఆస్బెస్టోసు సిమెంటు రేకులు
బట్టి
మీకు కావలసిన అన్నిరకములు - అన్ని సైజులలోను -
తక్కువ ధరలలో లభింపగలవు.
ప్రొప్రైటర్లు
యం. పెంచలయ్యశెట్టి అండ్ బ్రదర్సు
సంతపేట — నెల్లూరు

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమంప్రైవేట్‌లిమిటెడ్,
మదరాసు-17.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, అధిక శ్రావణ శుద్ధ దశమి
ప్రకాశనం, 1880. (25-7-1958)

భూ సంస్కరణల బిల్లు (2)

ఆంధ్రప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణల బిల్లు ఏ వర్గాన్నీ సంతృప్తి పరచలేదు.

అతివాద పార్టీలు ఆక్షేపిస్తున్నవి. కాంగ్రెస్ వాదులు సైతం సంతృప్తిని ప్రకటించడం లేదు. ఇదకు పెద్ద రైతులుగూడా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఈమూడు వర్గాలవారి అసంతృప్తికి కారణాలు వేర్వేరు కావచ్చు.

భూసంస్కరణల ఆశయమేమిటో అగమ్య గోచరంగా వున్నది. రెవిన్యూమంత్రిగారు చెప్పినట్లు ఒక్కరిచేతిలో ఎక్కువభూమి వుండకుండా చేయడమే దీని లక్ష్యమా? భూములులేని వ్యవసాయదార్లకు భూపతి కల్పించడం దీని ఆశయమా? లేక భూమిని ముక్కచెక్కలుచేసి రద్దారా ఆదిశోత్పత్తిని పాధించడం దీని వుద్దేశ్యమా?

ప్రస్తుతం ఆంధ్ర భూసంస్కరణల బిల్లు వీటిలో దేనిని సాధించలేదని ఘంటాపథంగా చెప్పవచ్చు.

సంస్కరణలపట్ల ప్రభుత్వ వుదాసీనతను గమనించి, భూస్వాములు యిప్పటికే జాగ్రత్త పడ్డారు; యీసాటికే తాత్కాలికంగా వున్న వారి పర్దుబాటుచేసుకొనుటకు కావలసినంత వ్యవధి యివ్వబడింది. అందువల్ల భూస్వాముల స్వాధీనంలోవున్న భూమి ఒక్క సెంటుగూడా ప్రభుత్వానికి చిక్కదు.

ఈ బిల్లువల్ల లక్ష ఎకరాలభూమి మాత్రమే పంపకానికి మిగులుతుందని శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు. దీనినిబట్టి భూములులేని వ్యవసాయదార్లకు భూమి లభించే ఆశ ఏమాత్రంలేదు.

ఈ సంస్కరణలవల్లనుపల్ల ఆదిశోత్పత్తిగణనుం దనుకోవడం వ్యవసాయంలో ప్రత్యక్ష అనుభవంలేనందువల్లనేగాని వేరుగాదు. ఇతర చోట్ల ఎట్లవున్నదో ఏమోగాని, నెల్లూరు జిల్లాలో మాత్రం చిన్నవారికంటే పెద్ద రైతులే సమర్థవంతంగా వ్యవసాయంచేసి ఆదిశోత్పత్తిగావిస్తున్నారు. పెద్దవారికున్న అవకాశాలు చిన్నవారికిలేవు. ఎక్కువ విస్తీర్ణంలో గిట్టుబాటైనట్లుగా, వ్యవసాయం, చిన్న కమతాలలో గిట్టుబాటుగాదు. అందువల్ల కమతం చిన్నదైనందున వుత్పత్తి అధికమౌతుందని భావించడం కేవలం భ్రమమాత్రమే.

అందువల్ల ఆంధ్ర భూసంస్కరణలబిల్లు ఆటు ఆశయపీడ్డినిగాని; యిటు ప్రజల అభిమానాన్నిగాని పొందలేకపోయింది. రాజకీయంగానూడా యిది కాంగ్రెస్‌కు నష్టదాయకమేగాని, ఏమాత్రం లాభపాటిదిగాదు. ఈ బిల్లు ప్రస్తే పెట్టుకోకుండావుంటే కనీసం సైతుల అభిమానమ్, బలమైనా కాంగ్రెస్‌పట్ల వుండేదేమో! ఈనాడు వారూ ఆగ్రహోదయంతోనే అభిమానాన్ని ప్రదర్శించగలరు.

ఈ బిల్లుని పరిశీలిస్తే, ప్రస్తుతపు కమతాలకు పరిమితి నిర్ణయించడమేగాని, అసలు వుద్దేశ్యం భవిష్యత్తులో ఒకరిచేతిలో ఎక్కువ భూమి లేకుండా చేయడమేనని స్పష్టంగా కనిపిస్తుంది. ఒక కేక యీనాడు కుటుంబం లోని వేర్వేరు వ్యక్తులపేర్లతో భూములు పరాధీనం చేయబడి, కాకాల్పికంగా ఒక వ్యక్తిక్రిందనే వున్నా, భవిష్యత్తులో అవి చీలిపోక తప్పదు. ఈ భూసంస్కరణల ఫలితం యీనాడు వెన్వెంటనేగాకుండా, భవిష్యత్తులో కనపడవచ్చు. అంతవరకైనా సంతోషించవలసి వుంటుంది.

పాలకు వేలంలక్షలు ఆదాయమిచ్చే ఇతర రంగాలలో దేనికీ పరిమితులు నిర్ణయించకుండా; కష్టపడినా పరిమితమైన ప్రతిఫలం వచ్చే వ్యవసాయరంగంలో మాత్రం యీ నిర్బంధాలు ప్రతిభపెట్టే ప్రభుత్వ విధానం ప్రజల వ్యతిరేకతకు గురియైనది. అభ్యుదయ భావాలుగల వారు, భూసంస్కరణలను అభిలషించేవారు సైతం, యీ పాక్షిక విధానాన్ని సమర్థించలేక పోతున్నారు. అందువల్లనే కనీసంగా భూసంస్కరణలను అమలుజరిపే ధైర్యం రాష్ట్రప్రభుత్వాలకు చిక్కలేదు. ఉత్తరప్రదేశ్, బీహారులాంటి రాష్ట్రాలు చెనుకముందులు చూడకుండా భూవిమతాలకుమాత్రమే పరిమితులు నిర్ణయించినవి. ఆంధ్ర ప్రభుత్వం మాత్రం ప్రస్తుతపు కమతాలకు పరిమితులు నిర్ణయించామనే పేరుతపప, ప్రయోజనంలేని బిల్లు తెచ్చి, వుభయభ్రష్టత్వమైంది.

బిల్లులోని వివిధ అంశాలపై యిప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటుతోకూడి వుంటుంది. అయితే ఆదాయాన్ని నిర్ణయించడంలో మార్పిడి అవసరం, ఆర్థికమాలకు కావలసినంత అవకాశం యీ బిల్లువల్ల కలుగుతుంది. వెంటనే దీనివల్ల తక్షణం కలుగబోయే లాభాలేమీ శ్రీకాకోయినా, క్రమంగా మాత్రం అసంతృప్తికి నిలయమై కాగలవు.

వార్తలు-వ్యాఖ్యలు

అధినేతల సమావేశం

పశ్చిమాసియాలో ఏర్పడిన యుద్ధపరిస్థితిని తొలగించడానికి అగ్రరాజ్యాల అధిపతుల సమావేశం జరగాలని, సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనను అమెరికా, బ్రిటన్‌లు తిరస్కరించినట్లే భావించవచ్చును. సోవియట్ రష్యా ప్రతిపాదన కేవలం ప్రచారం నిమిత్తం చేయబడిందని పశ్చిమ రాజ్యాల పరిశీలకులు భావిస్తున్నారు. రష్యా ప్రతిపాదన ఆంతర్యం ఏమైనప్పటికీ, దానిని పశ్చిమరాజ్యాలు తిరస్కరించడం రాజనీతిజ్ఞతకాదు. పశ్చిమ ఆసియాసమస్యలు విశ్వరాజ్యసమితిద్వారానే పరిష్కారం కావాలని అమెరికా అధ్యక్షుడు, బ్రిటిష్ విదేశాంగమంత్రి సూచించారు. రాజ్యాధినేతల సమావేశంద్వారానైనా, విశ్వరాజ్య సమితిద్వారానైనా పశ్చిమాసియా సమస్యల పరిష్కారం కావాలంటే తొలుతనుండి అమెరికాసేవలు వైదొలగవలసి వుంటుంది. కావున రాజ్యాధిపతులపథి జరగడానికి అవకాశంలేనప్పుడు విశ్వరాజ్య సమితిద్వారానే రష్యా యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం వుత్తమం. అంతేకాని, ఇరాక్‌కు సేనలు పంపుతామని రష్యా, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లు ప్రకటించడంవల్ల సమస్య పరిష్కారంకాదు. నాజర్, కృశ్చేవ్‌ల సైన్యాలు ప్రవేశిస్తే తొలుత నుంచి అమెరికా, బ్రిటన్‌ల సేనలు వైదొలగవలసని భావించడం అవివేకం కాగలదు.

నెహ్రూ తొందరపాటు

శిఖరాగ్ర సమావేశం జరిపించాలని, సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు వరిసే, యిండియా ప్రధాని శ్రీ నెహ్రూకూడా ఉత్తరం వ్రాశాడు. కాని యీ విషయంలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్‌లు కృశ్చేవ్ వుత్తరానికి ప్రత్యుత్తరమివ్వకముందే, ప్రధాని శ్రీ నెహ్రూ ఆతొందరపాటు కృశ్చేవ్‌కు ప్రత్యుత్తరమివ్వడంలో తొందరపాటు ప్రదర్శించారని చెప్పవలసివుంది. కృశ్చేవ్ ఆహ్వానం గురించి, లండన్, వాషింగ్టన్‌లు అభిప్రాయాలు తెల్సున్నవో తెలుసుకోవడానికి ప్రయత్నించి వుండవలసింది. అట్లని బ్రిటన్, అమెరికాలతో కూడా సమర్థించమని కాపడంలేదు. కాంతి సాధనలో కృశ్చేవ్ ఎత్తుగడలను ఖండించేవారుకూడ లేకలేదు. వాస్తవంలో, ప్రస్తుత కల్లోల పరిస్థితుల్లో, ప్రపంచశాంతి విశ్వరాజ్యసమితిద్వారా సాధించడం శ్రేయస్కరం. అపలు సమస్య విశ్వరాజ్యసమితి పరిశీలనలో వుండగా, శిఖరాగ్ర సమావేశం జరపాలని కృశ్చేవ్ కోరడంలో ఏదో రాజకీయపుచెత్తుగడలు వున్నవని స్పష్టమవుతున్నది. కావున కృశ్చేవ్ శిఖరాగ్ర సమావేశ ప్రతిపాదనలోని లోతుపాతులను తెలుసుకోకుండా, వెంటనే మన అంగీకారాన్ని తెలియజేయడంలో ప్రధాని నెహ్రూ తొందరపడ్డారనే చెప్పవలెను. అంతేకాదు, భారతప్రభుత్వంయొక్క తటస్థవిధానం ఎగిరిపోయిందనీ, రష్యా మనకు అమితంగా వ్యవహరించిందని, కృశ్చేవ్‌కు నెహ్రూ యిచ్చిన జవాబు అనుమానానికి అవకాశమివ్వడం విచారకరమైన విషయం. ఇటువంటి విషయాల్లో మన్మోహన్ సింగ్ నెహ్రూ తొందరపడకుండడం, దేశశ్రేయస్కరదృష్ట్యా, అత్యంత అవసరం.

ఇరాక్ ప్రభుత్వగుర్తింపు

ఇరాక్ ప్రభుత్వమునుండి తమను గుర్తించవలసినదిగా లాంఛనప్రాయమైన వర్తమానం అందగానే భారతప్రభుత్వం ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తిస్తామని యిండియా ప్రభుత్వం ప్రకటించడం సంతోషించదగినవిషయం. ఇరాక్‌లో ఏర్పడిన క్రొత్తప్రభుత్వం దానంతట స్థిరపడినట్లే కన్పిస్తుంది. సోవియట్ రష్యా, చైనాసహా అనేకదేశాలు, యీనాటికే, క్రొత్త ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించినవి. క్రొత్తప్రభుత్వానికి పూర్తిసహాయం చేస్తామని, సంయుక్త అరబ్ రిపబ్లిక్ వాగ్దానం చేసింది. పశ్చిమ ఆసియా పరిస్థితులు విషమించకుండా చేయడానికి ఇరాక్ క్రొత్త ప్రభుత్వాన్ని పశ్చిమరాజ్యాలు వెంటనే గుర్తించడం అవసరం. ఇరాక్ ప్రభుత్వం యిప్పటివరకు పశ్చిమరాజ్యాలకు వ్యతిరేకమైన విధానాన్ని అవలంబించలేదు. వెనుటి ప్రభుత్వం వీర్చుకున్న ఒప్పందాలను ఆన్నింటిని గౌరవిస్తుందని స్పష్టంచేసినా, అమెరికా బ్రిటనుల వైఖరిలో మార్పురాకపోవడం విచారకరం. ఈ వైఖరి పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి తోడ్పడదు, సరికదా మూడవప్రపంచ విషయంలో కొత్తచిక్కులు ఏర్పడవచ్చు. పశ్చిమరాజ్యాల అనుచిత వైఖరి వల్లనే, సోవియట్ రష్యా, పశ్చిమ ఆసియాలోప్రవేశించడానికి వీలైనది. ఇప్పటికైనా పశ్చిమరాజ్యాలు దూరదృష్టి ప్రదర్శించకపోతే పశ్చిమ ఆసియాను కమ్యూనిజానికి బలిచేసిన నిందను పశ్చిమరాజ్యాలు భరించవలసి వస్తుంది. కావున దురాక్రమణ సమ్మానాలు మాని, ఇరాక్ రిపబ్లిక్‌ను పశ్చిమరాజ్యాలు కూడ గుర్తించడమే విజ్ఞత అనిపించుకుంటుంది.

పాకిస్తాన్ ఎన్నికలు

ఈ వారం కరాచీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో, పాకిస్తాన్ ప్రధాన జనరల్ ఎన్నికలను వచ్చే ఫిబ్రవరివరకు వాయిదాచేస్తూ తీర్మానించబడడం, ఆశ్చర్యకరంగాదు కాని, పాకిస్తాన్ పాలకయెుక్క మాటలకు చేతలకుగల కారకిత్యంమాత్రం చక్కగా మరోసారి బెల్లడియింది. ప్రెసిడెంటు మీర్జా, ప్రధాని నూన్ మండలి పాకిస్తాన్ అధికార వర్గమంతా, యీసంవత్సరంనవంబరులోగా ఎన్నికలుజరిపిస్తామనివాగ్దానాలుచేస్తూ వచ్చారు. కాని హఠాత్తుగదకు అఖిలపక్ష సమావేశంపేరుతో ఎన్నికలు వాయిదాపడడం కేవలం మోసంగా కనిపిస్తున్నది. పాకిస్తాన్ ఏర్పడి 11 సంవత్సరాలు అయినా, యీనాటికి జనరల్ ఎన్నికలు జరుగకపోవడంవల్లనే, పాలకుల పరిపాలనా వ్యవస్థ వ్యతిరేక స్వభావం చక్కగా ద్యోతకమౌతున్నది. జనరల్ ఎన్నికలనేవి ప్రజల జన్మహక్కు. కాని రాజకీయకేత్తల చిత్తానుసారంమీద అవి ఆధారపడివుండడం శోచనీయమైన విషయం. వీలైనంతకాలం ప్రజలనెత్తినకూర్చొని పాలించాలనే దుర్బుద్ధివల్ల, పాకిస్తాన్ జనరల్ ఎన్నికలు వాయిదా పడడానికి వేరొక కారణం కనుపించదు. ఈ విధంగా ఎన్నికలు జరపకుండా, కాలంవెళ్లబుచ్చుతూపోతే, ఎప్పుడో ఒకసారి ఇరాక్ విప్లవంవంటిది పాకిస్తాన్‌లోజరిగినా ఆశ్చర్యమేమీ వుండబోదు.

రాజభాషా సమస్య

ఇంగ్లీషే భారతరాజభాషగా వుండాలని, కేంద్రం యిందుకనువుగా రాజ్యాంగాన్ని సవరించాలనీ, భారతీయులలో చాలమంది ఇంగ్లీషు మాతృభాషగా వుందికనుక దాన్ని భారతభాషల పట్టికలో చేర్చాలని హైదరాబాద్ పదన్ను తీర్మానించింది. అది సమయంలో, అధికార వ్యవహారాలన్నింటిలో, ఇంగ్లీషుస్థానే హిందీని ప్రవేశపెట్టేందుకు త్వరగా అవసరమైన చర్యలను కేంద్రప్రభుత్వం తీసుకోవాలని, భోపాల్‌లో జరిగిన రాష్ట్రభాషా ప్రచారపమ్మేళనం మహోపరి తీర్మానించింది. హైదరాబాద్‌లో రాజాజీ, భోపాల్‌లో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలీగారలు ప్రసంగించారు. ఈ విధంగా రాజభాషా సమస్యను గురించి రెండు వాదాలు వినిపించినవి. ఇంగ్లీషువారి పరిపాలన తొలగిపోయినా, ఇంగ్లీషునే రాజభాష చేయాలని పిడివాదంచేయడం సమంజసంగాలేదు. 38 కోట్లమందిలో 16కోట్లమందికి అర్థమయ్యే హిందీభాష దేశభాషగాకుండా దేశంలో నూటికొక్కరికి తెలిసిన ఇంగ్లీషుభాష దేశభాష ఎలాగాగలదో ఆంగ్లభాషావాదులకే తెలియాలి. అంతర్జాతీయ అవసరాలకోసం, ఇంగ్లీషును ప్రోత్సహించవచ్చు. అన్నిటికి కాత్రుత్వానికి సంబంధించిన పర్యాయపదాలను ఇంగ్లీషులోవున్న వాటికే మన భాషల్లోకి యిముడ్చుకోవచ్చు. దాదాపు మన ప్రాంతీయభాషలన్నీ రాజభాషలు, బోధనాభాషలుగావుండి, హిందీ అంతర్రా

—శేష 12.వ పేజీలో



● కృశ్చేవ్ భాగ్యరాసి అమోఘమైనది!
● పాశ్చాత్యరాజ్యాలు ఉమ్మడిగా నజర్- బ్భూగ్బాలను శాంతిభిక్షకోరడం ఉత్తమం

కృశ్చేవ్ భాగ్యరాశి అమోఘమైనది! అతడి గర్భశత్రువులే అతడికి సేవాపరాయణులవుతున్నారు. అతడు విపత్కరమైన సంకటంలో పడినప్పుడల్లా, అతని శత్రువర్గం వెంటనే సాయపడుతున్నది. క్రుశ్చేవ్ నిజంగా అదృష్ట జాతకుడైన రాజకీయ నేత.

ఇరాక్‌లో (వాగీ కాదట) ఖాసిం కలిగించిన గల్లోలును ఆకస్మికంగా లెబనాన్-జోర్డాన్ సీమలలో అమెరికా - బ్రిటిష్ సేనల దింపుడు యించుమించు పూర్తిగా మరపించింది. (లోహియా అనుచరుల వంటి మహామేధావులెవరో కావలెనని జ్ఞాపకముంచుకుంటే అది అసాధారణదృశ్యం. లెబనాన్‌లో అమెరికా సేనలదింపుడును నిరసిస్తూ లోహియా సోషలిస్టుపార్టీ తీసిన ఊరేగింపులో (బొంబాయిలో) 'కమ్యూనిస్టుల హస్తాకాంత నశించవలెను' అనే నినాదం వినిపించింది).

పూర్వం హంగేరీమీద రష్యా విరుచుకపడినప్పుడు, బ్రిటిష్-ఫ్రెంచివారూ సూయజ్‌పైబడి, రష్యాను నిందించగల నైతిక శక్తిని గోల్పోయినది. కాగా సూయజ్ నుంచి బ్రిటిష్-ఫ్రెంచి బలాలు మరలిరాక తప్పలేదు; హంగేరీ మాత్రం సంపూర్ణంగా రష్యా కైవశమైనది. పాశ్చాత్యుల రాజనీతి చాతుర్యమీవిధముగా ప్రదర్శింపబడినది!

ఈసారి యుగోస్లావియామీద రష్యా విరుచుక పడకముందే, సూయజ్ ఉదంతాన బ్రిటిష్-ఫ్రెంచివారికి హితవుగరపి మరలించిన అమెరికా లెబనాన్ గడ్డన 'పప్పులో కాలు' వేసింది; బ్రిటన్ దాని ననుసరించి జోర్డాన్‌లో 'తప్పటడుగు' వేసింది. ఈ వేయడం ఇమ్రేనాజ్ ఉదంతాన్ని మరపించి సోవియట్‌రష్యా నియంతలకు మహోపకారం జేసింది. ఐనప్పటికీ యిందులో 'గుడ్డిలో మెల్ల'గా ఒక పని జరిగింది. యుగోస్లావియామీద రష్యా దూకక పూర్వము యిది జరిగింది; యీ చర్యను యుగోస్లావియా సైతం ఖండించింది. ఇండియా, యుగోస్లావియా, స్వీడన్, జపాన్, అమెరికా చర్యను నిరసించినవి. ఇందులో యుగోస్లావియా ప్రముఖ పాత్ర వహించినది. ఇట్టితరి, యుగోస్లావియామీద - సందడిలో సమారాధనగా - రష్యా విరుచుకపడెనా, దానివల్ల అపకారం రష్యాకే అత్యధికంగా కలుగుతుంది. ఈ సందడి తగ్గినాక చేదామన్నా రష్యాకది చాల కష్టమవుతుంది. అంతకూ రష్యా తెగబడినా అంతర్జాతీయ కమ్యూనిజంయొక్క అంతం ఆరంభమైనట్లనని ఎంచవచ్చును.

ఇంతకూ లెబనాన్ - జోర్డాన్ సీమల నుంచి అమెరికా-బ్రిటిష్ సేనలు మరలేనా లేక నజర్ చేత పాలికేక వేయించుకొని రష్యా సేనలు అరేబియాలోకి ప్రవేశించేనా? ఈ విషయాన్ని చర్చించడంలో ఒక సంగతి జ్ఞప్తి యందుండవలెను.

భౌగోళికంగా, ప్రస్తుతం గడబిడ జరిగే సీమకు సమీపంగా వుండేది రష్యా. ఐనప్పటికీ, రాజకీయంగా అడ్డాలున్నవి. టర్కీ, పర్షియాల సమ్మతితో లేక వాటినికాదని రష్యా సేనలు అరేబియాలోకి జొరబడవలెను. రష్యన్ విమానాలు రావలెనన్నా టర్కీ, పర్షియాల ఆకాశమార్గాన రావలసిందే; అదీ అంతే అవుతుంది.

కాని ఇట్టిచిక్కు పాశ్చాత్య రాజ్యాలకు లేదు. మధ్యధరాసముద్రం వారి పరమ్ము. జిబ్రాల్టర్, మాల్టా, సైప్రస్ దీవులు వారివి. మధ్యధరాసముద్రపు అరేబియాకోస్తా వారికి రాజమార్గం.

కాని లెబనాన్ స్వతంత్రిస్తే, ఆ 'రాజమార్గం' వుండదు. ప్రవేశానికి ఇజ్రయిల్ కోస్తా మాత్రమే వుంటుంది.

వచ్చిన పాశ్చాత్యసేనలు మరలిపోతే తప్పును దిద్దుకునిపోయి నట్లవుతుంది. పాశ్చాత్య విరోధివర్గాన్ని మరింత బలపరచిపోయి నట్లవుతుంది; అగ్రరాజ్య ప్రతిష్ఠను కొంత వరకు నీటగల్పి పోవలసివస్తుంది. ఇన్ని జరిగినా, అరబ్ రాజ్యాలతో తమ పలుకుబడి కొంచమైనా వుండేనా?

పాశ్చాత్యసేనలు మరలకపోతే, పాశ్చాత్య రాజ్యాలకు తీరని నష్టం కలుగుతుంది. ఆటం - హైడ్రోజన్ బాంబులు లేకుండా, ఆ సీమవరకే యుద్ధాన్ని పరిమితం చేసినా, పాశ్చాత్యులు గెల్వలేరు సరిగదా, తమ నేస్తములైన టర్కీ - పర్షియాలు గట్టిదెబ్బ తినగలవు. యిది లాభంలేనిపని. ఇంతేగాక యిక్కడ పరిమితంగా యుద్ధాన్ని అనుమతించడానికి లోకంలో ప్రజాభిప్రాయం సిద్ధంగా లేదు. ప్రపంచ యుద్ధభయం జనాన్ని లోకమంతటా బాధిస్తున్నది.

ఇప్పటికైనా మించిందిలేదు. ఇరాక్‌లోని క్రొత్త ప్రభుత్వం బాగ్దాద్ సంధిని కాలదన్నదట. కాగా, నజర్ రష్యాకు వెళ్లింది, రష్యా సేనలను దుమికించుకోడానికి గాదట. తాను పిలవనిదే రావద్దని చెప్పడానికి.

రష్యాకు అరేబియాలో ఒక స్థావరం కలగడం నజర్ ఎన్నటికీ యిష్టపడడు. సర్వతంత్ర స్వతంత్రంగా అరేబియాలో అధికారాన్ని చెలాయించవలెనని అతడి ఆశయం కావచ్చును. ఐతే ఏమి? స్పెయినులో ఫ్రాంకో, పోర్చుగల్‌లో సాలజార్, కొరియాలో సిగ్మన్ రీ, లెబనాన్‌లో చామూన్, జోర్డాన్‌లో హుసేన్ - వీరికంటె ఏ రకంగా నజర్?

నజర్ చేసిన అపరాధమేమీ లేదు. ఇరాక్‌లోని నూనె (ప్రపంచంలోకల్లా అత్యధికమైన నూనె ఉత్పత్తి ఇక్కడే అవుతుంది) ధరిత్రంగా పాశ్చాత్యులకు లెంకే అవకాశమింకా వున్నది.

ఈ వ్రస్తుత, ఉత్తరాఫ్రికా, అరేబియా సీమలు మునుపటివలె పాశ్చాత్యులకు అనుకూలమైన వారిచేతిలో వుండవు, వుండవు, వుండవు. ఇది సత్యం. ఈ సీమలలో పరిణామాలను రాగల

—రెండవ పేజీలో.



అమెరికాలోని కళాశాలల్లో పట్టభద్రులైనవారిలో 'స్నేహప్రియు'లైన విద్యార్థులను ఎన్నుకోవడం జరుగుతుందట. అక్కడ అదొక గౌరవం. రూజువెల్టు హైస్కూలులో స్నేహితులుగా ఎన్నుకోబడిన హరిజాకాసన్; మిస్ బొన్ని బెన్సన్ (అమెరికా వ్యవసాయమంత్రి కుమార్తె); మధ్యలోవున్నవారు వ్యవసాయమంత్రి ఎజ్రాటాఫ్టబెన్సన్

నాగార్జునసాగర్ ప్రాజెక్టును పెన్నవరకు విస్తరింపజేయాలె

ఉత్తర తాలూకాల శాసనసభ్యుల, రైతు సంఘప్రతినిధుల సమావేశ విజ్ఞప్తి

నాగార్జునసాగర్‌ప్రాజెక్టును మొదటిదశతో ముసి నదివరకు ఆపివేయకుండా ఖోస్లా కమిటీ సూచనలప్రకారం పెన్నవరకు విస్తరింపజేస్తూ, దానిలో భాగమైన కావలి-కనుపూరు కాల్వల త్రవ్వకాన్ని ప్రారంభించవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరుతూ, 22 తేదీ నెల్లూరులో జరిగిన ఉత్తర తాలూకాల శాసనసభ్యుల, నాగార్జునసాగర్ రైతుసంఘ ప్రతినిధుల సమావేశంలో తీర్మానించబడింది.

సమావేశం కిసాన్ పబ్లికేషన్ కార్యాలయంలో, శ్రీ నలమోతు చెంచురామానాయుడు గారి అధ్యక్షతన జరిగింది.

శాసనసభ్యులు శ్రీయుతులు దిరిశాల రమణారెడ్డి, సానికొమ్ము కాసిరెడ్డి, గుజ్జుల యలమందారెడ్డి, మాలాసాహెబు, కాకం వెంకటరెడ్డి గారలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రైతుసంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి మహానంద, ప్లానింగు కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

ఇటీవల ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఒక దశమాత్రమే ప్రణాళికా సంఘంవారి ఆలోచనలో వున్నట్లు. రెండవది వారి ఆలోచనలో లేదని చెప్పిన విషయంపై సమావేశంలో చర్చజరిగింది. యలమందారెడ్డి, మాలాసాహెబు, మహానంద గారలు మాట్లాడుతూ ప్రణాళికాంధో కన లేనిదే ఖోస్లాకమిటీ సూచనలమేరకు, ప్రాజెక్టును పూర్తిగా సాధించుకోలేమని హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును మొదటిదశతో ఆపకుండా పెన్నానది వరకు విస్తరింపజేయాలని గ్రామ గ్రామాన వున్నంది ప్రజల పంటకాలతో నిరసనల పంపుటకు తీర్మానించబడింది.

—మా. వి.

కాకర్ల కామాక్షయ్యగారి [illegible]

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, వరుపవాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధములు మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగుపోస్టేజి వేరు.

'ఆయుర్వేద కేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కొత్తపాపఱీధి- నెల్లూరు.

ప్రజాశక్తి 25—7—58 శుక్రవారం

నెల్లూరు వార్తలు

విమర్శకుడు

ముఖ్యమంత్రి డాక్టరేట్ విరుదుపై దావా

ఆంధ్రప్రభ వ్యాసకర్త శ్రీ వీరం సంజీవరెడ్డిపై ధూషణతో కూడిన పరువు నష్టం (డాక్టర్ ఆఫ్ లాస్) గౌరవమును శ్రీ వేమా కోటయ్యవిద్యాలయంవారు ప్రదానంచేయ వలసిందిగాను, ఆ విధమగు గౌరవమును పొందగా శ్రీ వీరం సంజీవరెడ్డి ఎటువంటి కృషిచేయలేదని, ఆ విధమగు గౌరవమును పొందుటకు ఆయన ఏ విధమగు అర్హతను సంపాదించ

నెల్లూరు డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో

O. P. No. 77 of 1958
In the minority of Punuru Rajanidevi Punuru Koteswari Devi.
—Petitioner

ఈ పైన బరుగు petitioner తన చెల్లెలు అగు పూనూరు రజనీదేవికి తనను Guardian గా నియమించి తన చెల్లెలు తరఫున Nellore పట్టణములోని పేటలోని, తమ తాలూకు యింటిని, తన చెల్లెలు తరఫునకూడా, విక్రయించుటకు తనకు Permission యివ్వవలసినదని కోరినందున, ఈ Petition విచారణకు 31-7-58 తేదిన పగలు 11 గం॥కు వాయిదా వేయబడి యున్నది. ఆక్షేపణ గలవారు తమ ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును.

—జి. సంజీవరావు - పిటిషనర్ ప్లీడరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 5 of 54 E. P. No. 409 of 56
కోటంరెడ్డి బసిరెడ్డి ... —వాది.
సోమాయగారి కోటయ్య —ప్రతివాది.

ఈ పైన బరుగు యిందుక్రింద వివరించిన ప్రతివాది గా॥ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 18-8-58 తేదిన యీలము వేసెదరు. గనుక పాటదార్లు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:- కావలి తాలూకా తుమ్మలపెంట గ్రామములో ప్రతివాది తాలూకు:- (1) సె 100 రు పట్టా కోరుమెట్ట సర్వే 1918 రు యె 7—24 ట్లు, శిస్తు రూ. 4-0-0 అందులో ప్రతివాది గా॥ 1-వ ప్రదేశమునకు హద్దులు:- [తూ] జడ్డా రాముడు, అ. సారిగాడు, కొల్లు మునలయ్య గార్లభూమి [ద] పాశల దురగయ్య భూమి [ప] సర్కారుభూమి [ఉ] అచ్యుత రామయ్యభూమి. యీహద్దులలోని సుమారు యె 1-0 ట్లలో సమిష్టిన సగం యె 0-50 ట్లు. 2-వ ప్రదేశమునకు హద్దులు:- [తూ] జడ్డా రాముడు, సారిగాడు, కొల్లు మునలయ్యగార్ల భూమి [ద] వాయిల తోటమ్మభూమి [ప] సర్కారుభూమి [ఉ] సాగిశెట్టి రామకృష్ణయ్య భూమి. యీ హద్దులలోని యె 3-70 ట్లలో ప్రతివాదికి సమిష్టిన హక్కుగల యె 2-15 ట్లు.

మొత్తం:- 2 ప్రతులు యె 2—65 సెంట్లు, సర్కారుపాట రూ. 160/- లు.

—వి. వి. శేషగిరిరావు - వాదిఅడ్వకేటు.

గురజాల డి॥ ము॥ కోర్టులో

S. C. 241 of 43. E. P. 220 of 55.
గుండా పున్నయ్య చనిపోయినందున వారికు కుమారులు గుండా వెంకటనాగేశ్వరావు వగైరాలు మైనరు గార్డియన్ తల్లి శంకరమ్మ వగయిరాలు ... —వాది.
రామరాజు సదాశివరావువగైరా—ప్రతివాద్లు.

(1) రామరాజు సదాశివరావు (2) యీ మల్లిఖార్జునరావు (3) యీ జానకిరామయ్య, 1, 3 సాకీ—శెట్టిపాలెం. 2 సాకీ—గురజాలకు

యీదిగువ షెడ్యూలు దాఖలా, మీ తండ్రి లేటు రామరాజు బుచ్చయ్యగారి గా॥ మీ స్వాధీనంలో యున్న స్థిరాస్థి 18-8-58 తేది పై కోర్టువారియెదుట వేలము వేయబడును.

షెడ్యూలు:-గుంటూరుజిల్లా పల్నాడు తా॥ గోవిందవారు శెట్టిపాలెం గ్రామంలోని వేలం జరుగు స్థిరాస్థి రామరాజు బుచ్చయ్య గా॥ ప్రతివాద్లు స్వాధీనంలోని కాపురపు యింటికి హద్దులు:- [తూ] రామరాజు శివరామయ్య యిల్లు [ద — తూ] రాజవీధి [ప] మాన్యా బుచ్చయ్యదొడ్లు, యీ హద్దులలోగల యున్న 3 దూలములు, 2 కంట్లతో కట్టబడిన మిద్దె. అందలి యీ వస్తు శిష్ట విద్యసామానులు, తలుపులు, ద్వారబంధములు సహా.

—కె. ఎ. వి. వి. యస్. నరసింహారావు, అడ్వకేటు.

గూడూరు వార్తలు

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

ఓడూరు దోపిడికేసు

గత సంవత్సరం డిసెంబరు 8 తేదిన ఓడూరు రామసాళెం వాస్తవ్యులు సుబ్బారెడ్ల రాఘవరెడ్ల ప్రతిభ్రతులు, ఓడూరు గ్రామ మునసబు స్వాధీనంలో వుంచబడివుండి గ్రామ చెట్టి కాళలాలో వుండిన గవర్నమెంటు చింతమానులను దౌర్జన్యంగా, గ్రామచెట్టిని కొట్టి అక్రమంగా ఎత్తుకొనిపోయారని, గూడూరు రూరల్ పోలీసు పెట్టిన కేసును గూడూరు జిల్లామునసబ్ మేజిస్ట్రేట్ కోర్టు శ్రీ ఆర్. వటేకన్ గారు విచారించి యీ నెల 15 తేదిన తీర్పుచెప్తూ, ముద్దాయిలిద్దరిని విడుదల చేస్తూ, కేసును కొట్టివేశారు. గ్రామకక్షల కారణంగా, ముద్దాయిలు కేసులో యిరికించబడినట్లు మేజస్ట్రేట్ అభిప్రాయపడ్డారట.

* * *

యం. యల్. సి. లకు సన్మానం

ఆంధ్రప్రదేశ్ లెజస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారలను యీ నెల 16 తేది సూళ్లూరుపేట పంచాయితీ అధ్యక్షుడు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంలో, గొప్ప అల్పాహారవిందు జరిగింది. నాటి సన్మానసభకు శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. పై యం. యల్. సి. ల గుణగణాలను ప్రశంసిస్తూ మాట్లాడారు. తర్వాత శ్రీ వెంకటకృష్ణారెడ్డి, పాపిరెడ్డిగారలకు సన్మానపత్రాలు సమర్పించబడినవి. శ్రీ డి. యస్. రెడ్డి, మనుభూరు కోదండరామరెడ్డి గారలు వుపన్యసించారు, అతిధిద్వయం కృతజ్ఞత తెలిపినతర్వాత, పంచాయతీ అధ్యక్షులు శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారి వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

విఖ్యాత చలనచిత్ర సంగీతదర్శకులు శ్రీ సుసర్ల దక్షిణామూర్తి గానకచ్చేరి చేశారు

* * *

బస్టాండ్ హోటలు మున్సిపాలిటీ స్వాధీనం

గత ఆరు సంవత్సరాలుగా కోర్టువ్యాజ్యంలోవుండి మున్సిపాలిటీకి స్వాధీనం కాబడకుండా వుండిన శ్రీ కె. యస్. నారాయణయ్యర్ నిర్వహిస్తుండిన గూడూరు బస్సుస్టాండు హోటలు కొట్టును, గూడూరు జిల్లా మునసబ్ కోర్టువారు, గూడూరు మున్సిపల్ కమిషనరుకు, స్వాధీనంచేసి యిచ్చారు.

ఈ హోటలుకొట్లు, యింత కాలంగా మునిసిపాలిటీ స్వాధీనంలో లేనందున దాదాపు రు. 10 వేలు ఆదాయం పోయినట్లే.

1950లో గూడూరు పంచాయితీగా వుండి నప్పుడు బోర్డువారు, బస్సుస్టాండులోని 6 కొట్లను 31-3-1952 తేదివరకు లీజుకు యిచ్చి వుండిరి. కొంత అవంతరం 1-4-1952 తేదిన తమకు స్వాధీనం చేయమని మున్సిపాలిటీ కోరింది. 6 గురు కొట్లవారు స్వాధీనం చేయలేదు. మున్సిఫ్ కోర్టులో వారిపై మున్సిపాలిటీ దావా వేసింది. ఖాళీచేయవలసినదిగా కోర్టు డిక్రీయిచ్చింది. శ్రీ వి. యస్. మణిఅయ్యర్ తప్ప మిగిలిన వారందరూ 1954-55 సం॥లో కొట్లను స్వాధీనం చేశారు. వి. యస్. మణిఅయ్యర్ వద్ద పనిచేస్తుండిన శ్రీ కె. యస్. నారాయణయ్యర్, మున్సిపాలిటీకి ఏలాటి హక్కులేదని మున్సిఫ్ కోర్టులో కేసు తెచ్చారు. ఆ దావా డిస్మిస్ చేయబడింది. దానిపై నారాయణయ్యర్, జిల్లాకోర్టులో "స్టే" తెచ్చారు. జిల్లాజడ్జి "స్టే" ఆర్డరును డిస్మిస్ చేశారు. ఈ నెల 13 తేది కోర్టువారు కొట్టును మున్సిపాలిటీ స్వాధీనం చేశారు.

* * *

మైకా కార్మికులకు కనీసవేతనాలు

ఆంధ్రప్రదేశ్ కార్ఖానాల చీఫ్ యిన్‌స్పెక్టరు శ్రీ ఎ. రామమూర్తి, యీ నెల 18 తేదిన గూడూరులో మైకాయజమానుల, కార్మిక ప్రతినిధులను సమావేశపరచి, మైకా కార్మికుల కనీసవేతనాలను సవరించు విషయమై చర్చించారు.

యజమానుల తరఫున శ్రీయుతులు బెజవాడ రామచంద్రారెడ్డి, ఉచ్చూరు బలరామరెడ్డి, నెలబల్లి సుబ్బారెడ్డి, డి. యస్. రెడ్డి, ఈదుర్గంటి సురేంద్రనాధ్, ప్రసాదరావు గారలూ; కార్మిక ప్రతినిధులు శ్రీయుతులు సి. సి. సుబ్బయ్య, జక్కల ఆదిశేషయ్య, యం. లీలామోహన్, యస్. సీతారాం, యం. రాధాకృష్ణారెడ్డిగారలు హాజరైనారు.

ప్రస్తుతం ఆహారధరల వస్తువుల ధరలు 1952 కంటే పెరగలేదు కాబట్టి, మైకాకార్మికుల వేతనాలను పెంచపనిలేదని యజమానుల తరఫున శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు వాదించారు. 1952 లో నిర్ణయించిన కనీస వేతనాలరేట్లు అప్పటికే చాలతక్కువ యనీ, దినసరి భృతి రు 1-50 న.పై. వుండాలనీ, జాక్‌హామర్‌తో పనిచేయువారికి రు. 3/-ల వేతనం నిర్ణయించాలనీ, మిగతా తరగతుల మైకా కార్మికులకు 1952 రేట్లమీద 100-కి 33⅓ వంతున వేతనాలను పెంచాలని సి. సి. సుబ్బయ్య వాదించారు. శ్రీ యస్. సీతారాం మైకాఫ్యాక్టరీ కార్మికులకు రోజు 1-కి రు. 1-25 న.పై. నుండి రు. 2/- వరకు రేట్లు నిర్ణయించి దీనికి సమానంగా నెల 1-కి రు. 32/-ల నుండి రు. 50/-వరకు జీతాల స్కేళ్ళు నిర్ణయించాలని వాదించారు.

కర్మాగారాలు, గనుల కార్మికుల వర్గీకరణంలో, కొన్ని మినహాయించి, కొత్త తరగతులు కొన్ని ఏర్పాటు చేయబడినవి. త్వరలో కనీసవేతనాల పునర్వ్యవస్థీకరణ జరుగగలదని ఫ్యాక్టరీల చీఫ్ యిన్‌స్పెక్టరు గారు చెప్పారు.

* * *

వెంకటేశ్వర్లగుంటలో శవం

ఈ నెల 22 తేదీ ఉదయం 9 గం॥కు గూడూరు వెంకటేశ్వర్లగుంటలో శవం తేలింది. మ.12గంటలకు ఆశవాన్ని బయటకు తీయగా పెట్రోలు బంకుదగ్గర బంకు పెట్టుకొనివున్న కృష్ణయ్యర్ గా శవాన్ని గుర్తింపబడింది. శవము పోస్టుమార్టముకు పంపబడింది. దా ఫు కారణాలు యింకా నిర్ధారణ కాలేదు.

ఇదీ లోకవృత్తం

(5వ పేజీ తరువాయి)

వారు పాశ్చాత్యులకు ప్రతికూలంగాకుండా వుంటే ఆజీ పదికేలని పాశ్చాత్యులు సహించవలెను.

పాశ్చాత్యులసాధ్యమే నాజర్ గూటుకట్టు మాయంచేయుటానికి కుతంత్రం పన్నింది. ఇప్పటికైనా, ఈజిప్టునుండలు షిగాన్ సరిహద్దు మొరాకోనుండలు పారసీక సరిహద్దువరకు పాశ్చాత్యులకు ప్రతికూలంగాని రాజ్యాలుండవలెనంటే, దానిని సమకూర్చగలవారు నాజర్. ప్రెంచివారికి శత్రువాక్రమాలు శ్రీరామరక్ష అనగలవారు బూర్గిబా.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు సమ్మతించి నాజర్, బూర్గిబాలను కలసి శాంతిభద్రతను కోరడం ఉత్తమం.

మొరాకో, అల్జీరియా, ట్యునీషియా, ఈజిప్టు, — ఆపైన ఖదాంతరాన ఆరేబియా సీమ — ఈ ప్రాంతాలలో పాశ్చాత్యుల పాతపద్ధతులు ఎందుకూ పనికిరావు. అక్కడ నెలకొనిన స్వచ్ఛమైన జాతీయావ్యయాలను ఎదిరించే సజ్జనులే పాశ్చాత్యులకు ప్రాతినిధ్యం తమ ప్రజలందు రాకుండా కాపాడగలరు.

గడియారాన్ని వెనక్కి త్రిప్పితే గడియారం చెడిపోవచ్చునుగాని, కాలపురుషుని కాలచక్రాన్ని అత్రిప్పుడు మరలించగలడా?

పాదిలి క్షామం

గత సంవత్సరం వర్షాభావంవల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున ప్రజలు నానా బాధలు పడుతున్నారు. పశువులకు గ్రాసం లేక అల్లాడుతున్నవి, కొండప్రాంతమైన తాడివారిపల్లి, మిర్జాపేట, గొల్లపల్లె, కోటగుంపాడు, చెన్నారెడ్డిపల్లె, కారుమానుపల్లె వగైరా గ్రామాలలో పేదలు నిమ్మపండ్లు, దేవదారి ఆకుతో ఆకలిబాధ తీర్చుకుంటున్నారు. నందికొండ, భద్రావతి ప్రాంతాలకు ఎక్కువమంది వలసపోతున్నారు. ఈ క్లిష్టపరిస్థితులలో ప్రభుత్వం యీ క్రిందిపనులు చేయించి క్షామబాధనుండి ప్రజలను కాపాడవలెను. (1) మిర్జాపేట—గొల్లపల్లెలకు చెందిన తేళ్ళ చెరువు ప్రాజెక్టు (2) తల్లపాడు—తాడివారిపల్లె మట్టిరోడ్డుకు కంకర వేయించుట.

తక్కువమిషనుగూడా యిచ్చి సహాయపడవలెను.

—యస్. గుండయ్య (మిర్జాపేట)

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వృష్టి

జులై 25, 26, 27 తేదీలు వాయుసహిత సామాన్య వృష్టి యుండును.

పుష్యమి కార్తె

ఆగస్టు 2 తేదివరకు పుష్యమికార్తె యుండును.

కావేరీ పుష్కరిణి

జులై 26 తేదీ గురు తులారాశి ప్రవేశం.

జులై తిధులు

26	శని	ఏకాదశి	రా 1-14 గం. వ.
27	ఆది	ద్వాదశి	రా 11-38 గం. వ.
28	సోమ	త్రయోదశి	రా 10-29 గం. వ.
29	మంగళ	చతుర్దశి	రా 9-50 గం. వ.
30	బుధ	○పూర్ణిమ	రా 9-40 గం. వ.
31	గురు	కృష్ణపాడ్యమి	రా 9-59 గం. వ.

ఆగస్టు తిధి

1	శుక్ర	విదియ	రా 10-50 గం. వ.

పంటలకు, త్రాగుటకు నీరు

నెల్లూరుజిల్లాలో అత్యధిక ప్రాధాన్యత యివ్వవలసిందిగా ఆదేశించినట్లు మంత్రి శ్రీ వి. బి. రాజు

బంగారుపేట బ్లాకులో పర్యటన

రామన్న పది పదిహేను సంవత్సరాలలో ప్రజలందరూ దేశాభ్యున్నతికి, గ్రామాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేయవలసి వుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలు శాఖామంత్రి శ్రీ వల్లూరి బసవరాజు 23 తేది బంగారుపేటలో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు. ముందుముందు రైతుల ఆర్థిక పరిస్థితులు బాగుపడేందుకు ప్రయత్నాలు అవసరమనీ, రైతు బాగుపడితే తప్ప దేశం బాగుపడదనికూడా శ్రీ వి. బి. రాజు అన్నారు.


తిరుపతినుండి గూడూరువస్తూ దారిలో శ్రీ బసవరాజు బంగారుపేట సమాజ వికాస కేంద్రాన్ని సందర్శించారు. బంగారుపేటలో మంత్రికి శాసనసభ్యులు, శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, శ్రీ అల్లం కృష్ణయ్యగారలు, జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ పి. మల్లికార్జునం, ఇతర స్థానికోద్యోగులు స్వాగతమిచ్చారు. అభివృద్ధి కేంద్ర కార్యాలయానికి మంత్రిగారిని పెద్ద ఊరేగింపుతో తీసుకు వెళ్ళారు. కార్యాలయంవద్ద బహిరంగసభ ఏర్పాటయింది. సభకు దాదాపు వేయిమంది గ్రామస్థులు వచ్చారు.

ప్రణాళికా శాఖామంత్రికి స్వాగతం చెబుతూ శ్రీ వెంకటస్వామిరెడ్డిగారు బంగారుపేటబ్లాకులో 375 గ్రామాలుండగా వున్నపని, ఇంత పెద్దప్రాంతంలో సమాజ వికాసకార్యక్రమం సమర్థతతో అమలుజేయడం సాధ్యంకాదేమోనని అన్నారు. బ్లాకు కార్యాలయాన్ని బంగారుపేటనుండి వెంకటగిరికి తరలిస్తారన్న వార్తలు, స్థానికంగా ఆపంతృప్తిని, నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయన్నారు.

శ్రీ వి.బి. రాజుగారు వుపన్యసిస్తూ, గ్రామీణ ప్రాంతాలకు రావడం ఇదే మొదటిసారి. కాని ఈ ప్రాంతాలకూ, హైదరాబాదు ప్రాంతంలో అధికభాగానికి అట్టేతేడాలేదు. మీ వలెనే మేమూ జమిందారులక్రింద చాలాకాలాలు ఉన్నాం. జమిందారీలు పోయినా జమిందారులు మాత్రం పోలేదు. ప్రజల్లో పార్టీలవాట్లు, అభిప్రాయాలు యింకా బలీయంగా వుంటూ, అభివృద్ధి నిరోధకంగా వున్నవి. మన అభిప్రాయాలను సాధ్యమైనంత త్వరలో మార్చుకోవాలి. రావలసిన మార్పు ప్రజల మనస్సుల్లోగాని, కేవలం గ్రామాల్లో కాదు. దేశంలో నూటికి 90 మంది పేదలు. వరమాయనశ్వరుడు దేవుడివలె పేదలను కనిపెట్టి వారి అవసరాలను తీరిస్తేనే ప్రభుత్వం మంచిది, లేకపోతే ప్రభుత్వంలో మనవాళ్లున్నా ఏమంత లేదాలేదు.

"ప్రజలు గతాన్ని మరచిపోవాలి. కొపటి పరిస్థితి ఆలోచించాలి. కాలంతోపాటు మారాలి. మళ్లీ మన మనుష్యులను గట్టివాళ్లను చేసుకోవాలి." అన్నారు.

పాంఘిక దురాచారాలను మాని పరస్పర అనుమానాలను త్రోసిపుచ్చి ప్రజలందరూ సమాజ పునర్నిర్మాణంలో నిమగ్నులు కావాలని చెబుతూ శ్రీ వి. బి. రాజు, అధికారులందరూ కాలానుగుణంగా మారి, ప్రజలకు సేవ చేయాలన్నారు. జపాన్ పెనుగుదల నరికట్టి, పిల్లలపోషణపట్ల అధిక శ్రద్ధ చూపించాలనీ, కేవలం వ్యవహాయంమీదే ఆధారపడరాదని మనిషిని, ప్రతికుటుంబమూ ఒక కూరగాయల



తోటపల్లిగూడూరు వనమహోత్సవం

తోటపల్లిగూడూరు బ్లాకు అధ్వర్యమున, వి. డి. ఓ. దస్తగిరిసాహెబుగారి కర్యదక్షతణలో వనమహోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది. వుత్సవము, చెట్లపెంపకాన్నిగూర్చి పరిబోధగీతములు, నినాదాలతోగూడిన బోర్డులతో శోభాయాత్రగా జరిగింది. గ్రామ వీధులలో 200 చెట్లు నాటబడి, వాటి పోషణ బాధ్యతి గ్రామస్థులకప్పగించబడింది. బ్లాకు వుద్యోగి బృందమంతా యీ కార్యక్రమంలో శ్రద్ధతో పాల్గొన్నది.

ఇట్లనే యీ బ్లాకులో తేరిన గూడూరు, చిన్న చెరుకూరు, ఈదూరు, బ్రహ్మదేవం, కాళ్ళపూడి, కృష్ణపట్నం వగైరా గ్రామములలోగూడా వనమహోత్సవం జరిగి, ప్రత్యేకంగా సీమకానుగ వుపయోగములను గూర్చి రైతులకు వివరించబడింది. —ఓ. వి.

* * *

గూడలి వీవర్స్ సొసైటి

గూడూరు తాలూకా గూడలి, నోపాల కృష్ణ చేనేత వస్త్ర వుత్పత్తి విక్రయసంస్థ ప్రారంభోత్సవం 18 తేది డిస్ట్రిక్ట్ జడ్జిగారు శ్రీ సత్యనారాయణ పట్నాయక్ గారిచే గావింపబడింది. కోట డాక్టరు శ్రీ పి. కాశావృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు వుపన్యసిస్తూ యీ సొసైటీ స్థాపనకు కృషిచేసిన పంచాయతీబోర్డు వారిని అభినందించారు. చేనేత పారిశ్రామికులు కష్టపడి సొసైటీని విజయవంతంచేసి, —కొరవ 13.వ చేతిగు



కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14.

ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:.
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ . సికింద్రాబాదు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అపీలు నె. 40/58. వ. ఏ. నె. 453/58.

షేక ఆపాదేశం —వాగి-(పిటిషనరు.)

(1) యిమ్మడిశెట్టి లోలమ్మ (2) పయ్యావుల మస్తాన్ బాషాసాహెబు

—ప్రతివాదులు - (కౌన్సిలర్లు.)

యీ నెంబరున వాది క్లయిం అర్జీని రద్దు నిమిత్తము దావా చేయుమా 2.వ ప్రతివాది యొక్క క్రీడిట్లర్లు యొక్క రెసీటు నిమిత్తం గూడా యీదావా నెరపుటకు పర్మిషన్ కోరి పిటిషన్ దాఖలు చేసినందుకు పర్మిషన్ నోటీసు & పబ్లికేషన్ నిమిత్తం 21-8-1958 తేదికి వాయిదా వేసారు. ఇందువిషయమై అభ్యర్థన అన్నవారు వాయిదారోజు పగలు 11 గంటలకు పైకోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయును.

—పర్నా వెంకయ్యనాయుడు,
వాది అడ్వకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. of 1957.

జక్కంరెడ్డి జయరామిరెడ్డి —వాది.

యొనమల బలరామయ్య —ప్రతివాది.

6-9-54 తేది గల ప్రామిసరీనోటు క్రింద రూ. 139-76 న. పై. వడ్డియెనలు రాబట్టుటకు యొనమల బలరామయ్య అను నీపై వాది దావాచేసి యున్నాడుగాన నీవు తప్పుకగాని, వకీలద్వారా గాని యీ కోర్టువారి యెదుట 1-8-1958 తేది పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలన్న తెలుపుకోవలయును.

—యస్. సుబ్రహ్మణ్యం - వాదివకీలు.

In the Court of the District Munsiff Gudur

O. S. No. 427/45. E P. No. 205/57

The State of Andhra represented by District Collector, Nellore-D. H. Vunnamreddy Anki Reddy -J. D.

పై నెంబరు డిక్రిబాకీ కొమ్మలు రాబట్టుటకు గానూ నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా తెనకెల్ల గ్రామములో ప్రతివాది తాలూకా:. ప్రతివాది వున్నంరెడ్డి అంకిరెడ్డితాలూకు:.

పట్టా నెం.	సర్వే నెం.	మెట్ట మాగాణి	పూర్తి విస్తీర్ణం.	విస్తీర్ణం.
78	110	తోట	4-87	2-43½
79	208/1	మేతబీడు	1-56	1-56
	209	,,	4-69	4-69
42	112	చావిడి	11-20 స.	3-50

—మొత్తం: రూ. 12-18½

పైన్లలో 1/4 భాగము చొప్పున వచ్చులేయు 3-4½ లను ప్రతివాది వున్నంరెడ్డి అంకిరెడ్డికి హక్కుగలిగి, అందులో వున్నంరెడ్డి అదిమళ్ళకు ధరణంరెడ్డికి లోబడి పర్మిషను పొటరూ. 200/- రూ. లుగా కోర్టువారి యెదుట 8-9-1958 తేది పగలు 11 గంటలకు యాలము చేయబడును.

—N. సుబ్రహ్మణ్యం - గవర్నమెంటుప్లీడరు.

పల్లెలు

బిరదవోలు చెర్లోపల్లి అగ్నిప్రమాదం

కావూరు తాలూకా బిరదవోలు చెర్లోపల్లిలో 20 తేది వుదయం 10 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి 49 యిండ్లు, 32 కుటుంబాల కొట్టములు, 25 పుట్ల ధాన్యం, 300 కొబ్బరి, ఒకఎద్దు ఆహుతియైనవి. నష్టం 50 వేల రూపాయలకు తక్కువకాకుండా వుంటుంది. అందరూ నిరాశ్రయులయ్యారు. రైతులందరూ పొలాలకు పోయివున్నందున తక్షణం ఆర్పేఅవకాశం లేకుండాపోయింది. వి. యల్. డబ్ల్యు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. ప్రభుత్వం యీ బాధితులకు వెంటనే సహాయపడవలెను.

—నాగాటి లక్ష్మంరెడ్డి

* * *

గంగులవారి చెరువుపల్లె పంచాయితీ ఎన్నికలు

ఉదయగిరి తాలూకా గంగులవారి చెరువుపల్లె పంచాయితీ ఎన్నికలు 16 తేది జరిగినవి. శిక్షయితులు కె. వి. రమణరాజు, కప్పా నారాయణస్వామిరాజు, వనకి రంగయ్య, విల్లంపాటి వెంకటయ్య, బదరబాగ్ని సంజీవరాజు, కంకణాల వెంకటయ్య (రిజర్వుడు). శ్రీమతి శ్రీరాం వెంకటసుబ్బమ్మగారలు పర్యవలంగ నిష్పాటిగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులుగా, తాలూకా కోపరేటివ్ సంఘ కార్యదర్శి, భారతసేవక సమాజ కార్యకర్త రైవ రమణరాజుగారు ఏకగ్రీవంగా వరింపబడ్డారు. —పిరా రెడ్డి

* * *

Wanted Clerk

★

The Indukurpet Co-operative Rural Bank Limited

P O Indukurpet, Nellore Dt.,

★

Wanted a clerk for the Indukurpet Co-operative Rural Bank Limited Preference will be given to graduates with the following qualifications

(1) Co-operative Training and Typewriting.

(2) Eificiency in accounts and correspondence.

(3) Experience in Co-operative Institutions.

Suitable candidates will have a chance of being promoted as Secretary in due course. Retired people may also apply. Applications should reach the undersigned on or before 1-8-1958. Salary according to qualifications and experience.

—Y. B. REDDY,
President.

ప్రకటన

నెల్లూరు జిల్లాజడ్జి కోర్టు O. S. 42/36 నెం॥ పందర్భంలలో వాదిఅయిన బ్రహ్మదేవం రామమ్మయున్నూ, ప్రతివాదులైన బ్రహ్మదేవం రామయ్య వగైరాలు పెద్దమనుష్యులం చెప్పిన ప్రకారం రాజీచేసుకొని ధాన్యముకు గాను య॥–7ర॥ట్లు భూమిని స్వంతంగాచేసుకొని ధాన్యమును అనుభవించుకోవలసినట్లు తీర్మానంచేసుకొనియున్నాము. అంతేగాని ఈ భూమిమీద ఆమెకు ఏలాటివాళ్ళుకు లేదు. ఆమె అసాళ్యంగా యున్నది. నాకు విరోధులం పై భూమిని రిజిస్టరుకాలంకు ఆదుమానం పెట్టుకొనుటకు ప్రయత్నం చేసియున్నారు. ఆమె పై విధముగా ఏమిచేసినను చెల్లనేరవు. అట్లు చేసుకొన్న వారలు నాకు కలుగు నష్టములకు బాధ్యులుదారులై యుండురని తెల్పడమైనది.

—బ్రహ్మదేవం రామయ్య,
బ్రహ్మదేవం - నెల్లూరుతాలూకా.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 140 of 1947 N. D. M. C.

E. P. No. 329 of 1956.

కనమర్లపూడి సుబ్బారావు —T. D. H.

పెనుబల్లి వెంకటవెంకటసుబ్బయ్య —J. D.

యీ నెంబరు డిక్రీయి క్రింద కనుపరచిన ప్రతివాది తా॥ ఆస్తిని యీ కోర్టువారియెదుట 11–8–1958 తేదిన పగలు 11 గంటల లగాయతు యేలము జరుపబడును.

షెడ్యూలు:. నెల్లూరుజిల్లా రావూరు తా॥ రావూరు సబ్‌రిజిస్ట్రీరులో చేరిన రావూరు గ్రామంలో ప్రతివాదికి హక్కు–అనుభవంగల మాగాణిభూమికి హద్దులు:. [తూ] పెనుబల్లి వెంచలాచాయుడుభూమి [ద] రాళ్లగుట్ట [ప] పంటకాలవ [వు] పెనుబల్లి కొండయ్యభూమి. యీ హద్దులలో వుండే పట్టా నెం. 770 రు, సర్వే నెం. 597 రు కోరుమాగాణి య॥–04 సెంట్లలో 1/3 భాగం దక్షిణ పార్శ్వం యు. 1–34 సెంట్లు. కిస్తు రూ. 7–2–0 అం. ఇట్టిరుపాట రూ. 500/- అం.

—S. P. R. నిరంజనరావు, వాదిలవ్యకేటు.

జమీన్‌రైతు

సంవత్సరంచందా	రూ 10–0–0
అర్ధ సంవత్సరానికి	రూ 5–0–0
ఒక ప్రతి	0–3–0

రైతుల సమావేశం

(3 వ పేజీ కొంచె)

రెడ్డిగారు ఎక్కువగా మాట్లాడారు. భూస్థితి జీవనాధారం కాపురపథంలోగాని, బయటగాని గరిష్టపరిమితి పెట్టుమని ఆలస్యం చేస్తారుగాని, వున్నవారు సోయి మెదపరని, ఎదురు వాదనచేసేవారులేక రైతులం తింగపడి పోరుష్మా కేమోనని, యీ రైతులసమావేశానికి జిల్లాలోనిక మ్యూనిస్టేతర కాపురపథ్యులందరికి కాను ఆహ్వానాలు పంపగా ఒక్కరూ రాలేదని; అందోళనచేస్తే కొంతకు కొంతైనా వుపయోగముంటుందని తన అభిప్రాయంగా రామచంద్రారెడ్డిగారన్నారు.

రైతులపక్షాన కాను జరుపుతున్న యీ అందోళనంతా తన కొరకని వచ్చిన విమర్శను పరిస్థానించి, ప్రస్తుత బిల్లు ప్రకారం తనకేమాత్రం యిబ్బందిగాని, వ్యక్తంగాని లేదని, రైతాంగానికి నేనజేసే ఆదుద్దారిప్పు, యిది తనకొరకుజేసే అందోళనకాదని రామచంద్రారెడ్డిగారు స్పష్టంజేశారు. రైతాంగం యిది గమనించి, తనకు చేయూత నివ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు. అందోళనలో రైతాంగం వెనుకబడిపోతున్నదని, మైత్రిగమనులవారుగూడా యింతేనని, దీనినిబట్టిచూస్తే నట్టితో పంబంధంగల వారిలో మాంద్యమెక్కువని అనుకోవలసివస్తుందని, రైతులు అందోళనజేసి తమ బలాన్ని మంత్రులకు చూపిస్తే వుపకారం జరుగుతుందని రామచంద్రారెడ్డిగారన్నారు.

అమల్లోకి రాదనే భ్రమవద్దు

భూపంపకరణాలం అమలులోకి రావనే భ్రమవద్దని, జరుగబోతున్న వాటివిషయంలో జాగ్రత్తగా వుండడమే రైతుల నేటి కర్తవ్యమని రామచంద్రారెడ్డిగారు హెచ్చరించారు.

ఆదాయాన్ని నిర్ణయించే పద్ధతినిగూర్చి ప్రస్తావించి, యిదివూర్తిగా డిప్టీకలెక్టర్లమీద పదలబడుతున్నదని, యీ విషయంలో ఎన్నో యిబ్బందులు కలగబోతున్నవని, ఇదివరకు బెంచీలక్రిందనుంచి లంచాలు తీసుకొనేవారు, యీసారు బెంచీలపైనుండే తీసుకుంటున్నారని, అవినీతి పెచ్చుపెరిగి పోయివున్న నేటి వాతావరణంలో లంచాలు యిచ్చినవారు లాభపడడం, లేనివారు లాభపడకపోవడం వుంటుందని రామచంద్రారెడ్డిగారు వెలిబుచ్చారు.

గౌహతి తీర్మానం

అస్సాం కాంగ్రెస్ తీర్మానం (గౌహతి కాంగ్రెస్) లో ఇకముందు ఏర్పడే కమతాలకేగాని, ప్రస్తుతపు కమతాలకు గరిష్టపరిమితి నిర్ణయించమన్నట్లు కనపడలేదని, కొత్త వ్యాఖ్యానాలు వస్తేతప్ప, ఆ తీర్మానం భావికమతాలకే పర్తిస్తుందని, యీ పరిస్థితుల్లో హైకమాండు ప్రస్తుతపు కమతాలకు పరిమితి నిర్ణయించమని రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడితేవడంతో అర్థంలేదని రామచంద్రారెడ్డిగారు వ్యాఖ్యానించారు.

భూపంపకరణాలవల్ల లక్షాధికారాలు మాత్రమే మిగులుతుందని చెప్పడంతో, వాటి నిరర్థకతను వెంకట్రావుగారు పరోక్షంగా చెప్పడమేమోనన్నారు.

అధికశిస్తులను ప్రతిఘటించాలె

జిల్లాలో ల్యాండుయిన్యూ పంపకరణాల సంఘం ఏర్పాటుచేసుకొని ప్రస్తావించి, ఏపనున్న బడితా రైతుమీదనే పడుతున్నదని, కోట్ల కొలది సేల్సుటాక్సుగూడారైతులే చెల్లిస్తున్నారని, అలాకుండాపోను పెంచబడుతున్న శిస్తులను రైతులు ప్రతిఘటించాలని రామచంద్రారెడ్డిగారు రైతులను కోరారు.

పనాకార వ్యవసాయాన్నిగూర్చి మున్ముటిస్తూ, సహకార రిజిస్ట్రార్లందరు యిదిసాధ్యంకాదని సాక్ష్యమిచ్చారని, అది సైద్ధాంతికపు మనవాకావరణానికి పరిపోదని అన్నారు.

రామనంద్రారెడ్డిగారు పెంట్సం 80 నిమిషాలసేపు వుపన్యసించారు.

పదేళ్లపంట సరాసరి తీసుకోవాలె

తర్వాత శ్రీ వేములపాటి సుబ్బరాయుడు గారప్రసంగిస్తూ, వాగార్జునసాగర్ పర్తుతం గుంటూరు మద్దలకే నిల్చిపోతున్నదని, అది నెల్లూరుజిల్లాకు విస్తరింపజేసి మెట్టకాలాలకు సౌకర్యం కల్గించాలన్నారు. మోపాడు ప్రాజెక్టు, క్రొత్తగావస్తున్న రార్లపాడు–యీ రెండు పాడుంటి ఎన్నో కుటుంబాలను పాడుజేస్తున్నవన్నారు.

భూమి పంట లెక్కకేల్చేటప్పుడు గతమూడేర్లుగాకుండ, గతపదేర్ల సరాసరి తీసుకోవాలని సూచించారు.

శ్రీ గండవరపు హనుమారెడ్డి మాట్లాడిన తర్వాత శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డిగారు వుపన్యసిస్తూ, సంవత్సరానికి యితర రంగాలలో 30 వేలం పరిమితిని అంగీకరించని పక్షాన వెహూర్తి, భూములవిషయంలో మాత్రం 3600 కంటే మించకూడదని పట్టుదలచూపడం ఆశ్చర్యంగా వున్నదన్నారు.

నూరు ఎకరాలంటేనిదే ట్రాక్టర్లు వగైరాలతో వ్యవసాయం గిట్టుబాటుకాదని శ్రీ వెనుబోలు వెంకట్రామారెడ్డి గారన్నారు. గరిష్ట పరిమాణం నుండి కొందుల వీర్లను మినహాయించాలన్నారు.

కమ్యూనిస్టులు యింత కంటే అపకారం చెయ్యరు

శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి చాల వుద్రేకంగా మాట్లాడారు. తన వ్యవసాయం జమాఖర్చులుచేస్తే నష్టంతేలిందన్నారు. చవుకతోపుల్లో పంపాదించింది వ్యవసాయానికి పెడుతున్నానన్నారు. పంట్లతోటలు, చౌకతోపులు, కొందులవీర్ల గరిష్టపరిమితి నుండి మినహాయించాలన్నారు. ఇండియా ప్రభుత్వంలో అత్యధికభీతం ఎంతవున్నదో, అంతి ఆదాయమొచ్చే భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించాలన్నారు. రైతులను ప్రభుత్వం చులకనగా మాడడం విచారకరమన్నారు. కమ్యూనిస్టులు యింతకంటే అపకారంచేయబోరని, వారైతే యింతకొంత ఎక్కువభూమి వదలిపెట్టి వుండేవారన్నారు. (ఈ మాట ఆసేపరికి శ్రీ ఆదపాల వెంకటకృష్ణారెడ్డిగారు ఆనందంతో 'వినం – వినం' అంటూ చప్పట్లుకొట్టారు) మిగిలే భూమిని ఖరీదుతీసుకొని భూములులేని వారికి పంచడాన్ని విమర్శించారు. తాను ఖద్దరుకట్టుకొని వుండిగూడా, ఆకళంకొద్దీ, ఖద్దరునుగూడా దూషించారు శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు.

కోర్టుకెనా పోవాలె

శ్రీ బద్దెపూడి వెంకటవారాయణరెడ్డిగారు మున్నటిస్తూ, రామనంద్రారెడ్డిగారు చేస్తున్న కృషి ధర్మమైనది, న్యాయమైనదని, ఎవరి పనాకారమున్నా శీఘ్రమైనా, రామచంద్రారెడ్డిగారు ఏకాకిగానైనా యింకా పుత్సాహంగా పనిచేయవలసి వున్నదన్నారు. రాజ్యాంగంలో అన్నివ్యక్తులవారికి సమానాధికారాలు, హక్కు–లు ఏర్పాటుచేయబడినవని, భూములకుమాత్రమే పరిమితు శేర్పాటుచేయడం రాజ్యాంగవిరుద్ధమని, యీవిషయం కోర్టుకైనా క్రీనుకోపోయి వాదించవలసి వుంటుందని శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు భూదించారు. భవిష్యత్తులో కమతాలకు మాత్రం పరిమితి విధించాలని, ఆదీ యితర వృత్తులవారి ఆదాయంతో సమానంగా వుండునట్లు నిర్ణయించాలని కోరారు.

తీర్మానములు

పలలో భూపంపకరణాలకు పంబంధించిన పరిధాన తీర్మానమేగాక, మరొక ఆరు తీర్మానములుగూడా గావించబడినవి. అందులో ముఖ్యమైనవి.

సహకార వ్యవసాయం

1952, 1956లో ప్రకటితమైన మద్రాసు, ఆంధ్ర భూపంపకరణాల నిబేధనమబట్టి ఆంధ్రలో సహకార వ్యవసాయం విజయవంతం కాలేదని తేలుతున్నదని; ఇది మన వాతావరణానికి, ప్రజల మనస్తత్వానికి సరిపోదని; వ్యవసాయరంగంలో సహకారపద్ధతి ప్రవేశపెట్టదలిస్తే రైతుల కపసరమైన పరికరాలు కొనటకు, వుత్పత్తి వస్తువులను విక్రయించుటకు, రైతుల పునరుద్ధరణ కార్యక్రమాలకు మాత్రం దానిని పరిమితం చేయవలసినదిగా కోరబడింది.

శిస్తులు తగ్గించాలె

రైతులపైశిస్తులభారం అధికంగా వున్నదని భావిస్తూ, ప్రభుత్వముచే క్రొత్త సీటివసూలు విధించబడి అభివృద్ధి పనులరూపంలో ప్రజల విరాళాలు వసూలుచేయనిపందర్భంలో తప్ప; తక్కిన అన్నిభూములమీద శిస్తులు 1953–లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపాటి స్థాయికి తగ్గించవలెనని తీర్మానించబడింది.

సోమశిల ప్రాజెక్టు

సత్వరం వుపయోగానికివచ్చి, దేశంలో విద్యుచ్ఛక్తినిస్తూ, విదేశీద్రవ్యాన్ని మిగుల్చుటకు దోహదమివ్వగల సోమశిలప్రాజెక్టు; కావలి – కనుపూరుకాల్వలను పూర్తిచేయవలసిందని; నాగార్జునసాగర్ ప్రాజెక్టువలె నెల్లూరుజిల్లాకు వెంటనే విస్తరింపజేయవలసిందని; ఇటీవల నిర్మించిన మధ్యరకం ప్రాజెక్టులను పూర్తి వినియోగానికి కేవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

జోనల్ పద్ధతి

ఆంధ్రనిమ్యం ఎన్నికల విషయంలో జోనల్ పద్ధతి రద్దుజేసి, బొంబాయి కలకత్తా వగైరా ప్రదేశాలలో మార్కెట్ విస్తరణకు దోహదమిస్తూ రైతులకు న్యాయమైనధర గిట్టుటకు ఎన్నికనిర్బంధాలు సడలించి, పరపతి సౌకర్యాలు కల్పించవలసిందిగా భారతప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించబడింది.

సంఘము

భూపంపకరణాల బిల్లు పై ప్రభుత్వానికి నివేదిక సమర్పించుటకు ఒక సంఘం ఏర్పరుప బడింది. శ్రీయుతులు బద్దెపూడి వెంకటవారాయణరెడ్డి, పెనుబోలు వెంకటరామారెడ్డి, కూటి కోదండరామారెడ్డి, దొడ్లలక్ష్మీనరసారెడ్డి, కందిపాటి సుబ్బారావురెడ్డి, ఈచూరు కృష్ణారెడ్డి, దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి, కరణం పద్మనాభయ్య, వేములపాటి సుబ్బారాయుడు, వేణుంబాక వీరరాఘవరెడ్డి, పెద్దిసేని రంగయ్యనాయుడు, వేమన రామచంద్రనాయుడు, దామవరపురంగారెడ్డి, ముంగర సుబ్బారెడ్డి, ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి, ఇందుపూరు వెంకరెడ్డి (నుంగమూరు), కేదాల లక్ష్మీనరసారెడ్డి, కేతిరెడ్డి బలరామారెడ్డి.

—తూ. వి.

జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. రై.

అడవుల సరిహద్దులు : రైతుల యిబ్బందులు

అనాదిగా గ్రామీణప్రజలు, తమకు అవసరమైన కంప, కట్టె, ఎరువులఆకు, వ్యవసాయమునకు అవసరమైన సామాగ్రి, పశువులకు మేతకెత్తుకొని ఏదో ఒకవిధంగా జీవితము గడుపుచుండిరి. బ్రిటిష్ ప్రభుత్వ హయాములో, అడవులు కొన్ని ప్రభుత్వయాజమాన్యముక్రిందను, మరికొన్ని జమీందారుల పాలనక్రిందను వుంటూ, ప్రభుత్వగ్రామాల్లో అధికారుల, పంచాయితీల యజమాయిషీలోను; జమీందారీ గ్రామాల్లో, జమీందారుల సిబ్బంది క్రిందను వుంటూవచ్చినవి. ఆటు తర్వాత కొంతకాలానికి జమీందారీ విధానం రద్దయి, వారి అడవులుకూడ ఫారెస్టు డిపార్టుమెంటువారికి అప్పగించబడినవి. ఈ అప్పగింతలోకూడ, ఆయా గ్రామాదుల కవసరమైన భూమిని ఆసాధీనముగానుంచి మిగతా ప్రదేశాల్లోనే అడవులను పెంపకం చేస్తామన్నారు.

కాని గతనాలుగైదేండ్లుగా యీ అడవుల పెంపకములో జరుగుచున్న లోటుపాట్లు గమనించినప్పుడు కలవరము గలుగుచున్నది. అడవుల యిబ్బందులనుగురించి న్యాయమైన పరిష్కారం జరగలేదు. ఇది ఎంతో దురదృష్టకరమైన విషయం.

మెట్టప్రాంతాల ప్రజలకు పశువులు, సన్నజీవాలే ముఖ్యసంపద. అవి కడుపారమేసి సత్తువను యివ్వగలిగితేనే, భూముల్లో పెంక మొలుస్తుంది; పంటపండుతుంది. అందువల్ల అడవులు నిత్యజీవితంతో ముడిపడివున్నవి. ఆట్టివారికి సంబంధించిన అడవుల పెంపకం పేరుతో జరుగుతున్న అన్యాయాలన్నీన్నీకావు. అడవుల సరిహద్దులపేరుతో అనాదిగా సాగుచేసుకుంటున్న భూములను, గ్రామకంఠాలను, ఫారెస్టులుగా మార్చుతున్నారు. సర్వేడిపార్టుమెంటువారు, గ్రామకంఠాలనుకూడ అడవులలో కలుపబోతున్నామని బెదరిస్తూ, రైతులతో చేరాలు ప్రారంభించి, అనుకూలిస్తే ఎడంగా హద్దులను నిర్ణయించడం, దబ్బివ్వనివారిని అష్టకష్టాలకు గురిచేస్తున్నారు. ఆసాధీన భూమి అనునది లేకుండా, వున్నభూమినంతా ఫారెస్టుగా మార్చితే; కంచెలను మూతవేసినప్పుడు గ్రామంలో పశువులు, సన్నజీవాలు కాలూనడానికికూడ వీల్లేకుండాపోతుంది. ఆనేకగ్రామాల్లో పశువులు వూరినుండి బైటకు పోవడానికి వీల్లేని పరిస్థితులు కల్పిస్తున్నారు.

ఈ విధానం యిలా శాశ్వతంగా కొనసాగిస్తే ముమ్ముందు దుష్పరిణామాలు పొడచూపగలవు. కావున ఫారెస్టు వుద్యోగుల దోపిడినుండి రైతులను రక్షించడం ప్రభుత్వకర్తవ్యం.

అడవుల పెంపకం, వాటి సంరక్షణ చెడ్డయని ఎవరూ చెప్పజాలరు. సస్యాభివృద్ధి, పశుగణాభివృద్ధికి అడవులు అత్యంతవసరం. కాని దీని కార్యక్రమాన్ని అమలు పరచుటలో జరుగుచున్న లోటుపాట్లను మాత్రమే ప్రభుత్వం పరిష్కరించవలసి వుంది. ప్రజల సహకారంతో ఫారెస్టు యిబ్బందులు సులభంగా పరిష్కారం కాగలవు. సరిహద్దులను నిర్ణయించుటకుముందు గ్రామస్థులందరినీ సమావేశపరచి, కంచెలు నూనిశేసే కాలంలో పశువులు, సన్నజీవాలు తిరుగుటకవసరమైన ఆసాధీనభూమిని, అనాదిగా రైతులు సాగుచేసుకుంటున్న శివాయిజమ భూములను, గ్రామకంఠాలను వదలి, మిగిలిన భూమిని మాత్రమే ఫారెస్టుక్రింద చేర్చాలని ప్రభుత్వమును కోరుచున్నాను.

—ధనెంతుల నరసింహం,
కార్యదర్శి,
నెల్లూరుజిల్లా కిసాన్ సమ్మేళన్.

బీద యినాందార్ల కడగండ్లు
రివిన్యూమంత్రికి విజ్ఞప్తి

ఇనాముల రద్దుచేశారు. అంతటితో ఆగక ఆ యినాములలో అనాదిగావుండే శిరములు రద్దుచేసి, 1950 సం॥నుండి కొన్నిగ్రామాలలో, 1956 సం॥నుండి అన్ని యినాం గ్రామాలలో శిరములు ఎక్కువచేసి, వాటికి సెస్సులు, సర్‌చార్జీలు జతపరచి, వసూళ్లు ప్రారంభించుటతో, బీద యినాందారుల కడగండ్లు చెప్పనలవిగాకుండా వుంది.

మన జిల్లాలోను యితరత్రాను, బీద యినాందారులున్నారు. ఇనాములలో వూసర క్షేత్రాలున్నవి; నుక్షేత్రములున్నవి. ఐదారేండ్లలో ఒకటి రెండు సంవత్సరాలే సాగు అయి, గొర్రు 1.కి రు 1–8–0 లేక రు 2/– లు కొక్కు మక్తాలు యిచ్చేవి వున్నవి. 10 సంవత్సరాలకూడ సాగుకాని పొరంబోకు యినాములుకూడ లేకపోలేదు. వేరొకప్రక్క డెల్టా ప్రాంతాలలో య 1.కి రు 400/– లు వరుమానమిచ్చే మాగాణి భూములుగల యినాములున్నవి. పొగాకు, మిర్చి, వేరుశనగ, శనగ, మెట్టవరి, నీలిమొక్కలు పండే గొర్రు 1.కి రు 1000/– లు ఆదాయమొసగే యినాం భూములున్నవి.

వీటికితోడు దేవాదాయ యినాములకు కూడ పైవిధముగా శిస్తులు విధించుటవల్ల రు 100/– నుండి రు 500/– లు వరుమానమొచ్చే దేవాలయాలు పాడుబెట్టవలసి వస్తోంది.

ఈ పరిస్థితులలో చిన్నచిన్న బీద యినాందారుల బాధలు, కష్టాలు ఎక్కువై, వారు దివాలా తీస్తున్నారు; వారి జీవనంకూడ చాల దుర్భరంగావుంది.

ఈ బీద యినాందారుల మొరాలకించే నాథుడు కనుపించుటలేదు. వీరి యిబ్బందులను గురించి ప్రభుత్వోద్యోగులకు అర్జీల ద్వారా ఖుద్దున చెప్పుకున్నా, విన్నవించుకున్నా, వారి అర్జీలు త్రోసిపారవేయడం, వ్యతిరేకమైన సమాధానములు యివ్వడం జరుగుతున్నది. బీద ఇనాందారులు తమ బాధా నివారణకు ప్రతి చిన్నపనికి అయిదారేసి వందలరూపాయలు ఖర్చుచేసి హైకోర్టుకు వెళ్లడం దుస్సాధ్యం.

కాబట్టి స్వల్పవరుంబడిగల దేవాలయములకు సంబంధించియు, బీదయినాందార్ల విషయంలోను, శిరం శిస్తుల పమూలు రద్దుచేయించవలసిందిగా, ఆంధ్రప్రదేశ్ రివిన్యూమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

వేములపాటి సుబ్బరాయుడు,
అరిమా[illegible]పురం. (కాంగ్రెసుఅభిమాని.)

సోమశిల

—o—

నిరంతరం ఆందోళన జరగాలని వెంకటగిరి సభలో శ్రీ రామచంద్రారెడ్డి

తుంగభద్రప్రాజెక్టు మన జిల్లాకు వుపయోగపడుతుందనుకొన్నామనీ, కాని వుపయోగపడలేదనీ; నాగార్జునసాగరంప్రాజెక్టు వచ్చింది కాని నెల్లూరుజిల్లాకు మాత్రము నీరు రాలేదనీ; మన జిల్లాకు సోమశిలప్రాజెక్టు వచ్చినప్పుడే రాపూరు, వెంకటగిరి, గూడూరు, ఆత్మకూరు తాలూకాలకు వుపయోగపడ్డది, 10 లక్షల ఎకరాలకు నీరు పారుదల అవుతుందనీ; మద్రాసులో ప్రాజెక్టులకు దబ్బుందికాని, ఆంధ్రలో ప్రాజెక్టులకు దబ్బులేకపోతున్నదనీ; నీర్లు అన్నిశక్తులకు కావలసినవేననీ; కాని ఎలక్షన్లలోచేసిన వాగ్దానాలు నెరవేర్చుటలేదనీ; మన జిల్లాఅవసరాలను ఎవరూ ఆలోచించుటలేదనీ; రెండవ ప్రణాళికలో సోమసిలను చేర్చుమని తాసెంతగాకోరినా, 500 మందిలో తనమాట చెల్లుబడికాలేదనీ, కాబట్టి సోమసిలప్రాజెక్టుకోసం నిరంతరం ఆందోళనచేయాలని, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు యీ నెల 14 తేది వెంకటగిరిలో జరిగిన సోమశిల ప్రాజెక్టు మహాసభను ప్రారంభిస్తూ వుపన్యసించారు; సోమశిల ప్రాజెక్టు కోసం తాముచేసిన కృషిని వివరించారు.

ఉదయం ప్రతినిధుల సమావేశం జరిగింది. సాయంకాలం బహిరంగసభ జరిగింది, ఎగువ సభ సభ్యులు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి సభ కధ్యక్షత వహించారు. శ్రీ కాసా గురవయ్య స్వాగతం చెప్పారు.

ఇంత తక్కువ ఖర్చుతో పూర్తిఅయ్యే ప్రాజెక్టు దేశంలో యింకొకటిలేదనీ, ప్రభుత్వంతో దబ్బులాడితేగాని సోమశిల ప్రాజెక్టు రాదేమోనని శ్రీ జి. సి. కొండయ్యగారన్నారు.

పెద్దపెట్టున ఆందోళన జరిగితేగాని సోమశిల ప్రాజెక్టు రాదని శ్రీ కె. యల్. నారాయణరావుగారన్నారు.

1903 సం॥నుండి సోమశిల ప్రాజెక్టు పరిశీలనలోవుందనీ, కాని దీనినిగురించి రాష్ట్రప్రభుత్వంశ్రద్ధతీసుకోవడంలేదనీ శ్రీ పెట్లూరు గోవిందరెడ్డిగారన్నారు.

జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ సమైక్యంగా కృషిచేస్తే సోమశిల ప్రాజెక్టును సాధించుకోవచ్చునని శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు.

శ్రీ కాసా గురవయ్య వందనసమర్పణం చేశారు.

సోమశిలప్రాజెక్టు సంఘసభ్యులుగా శ్రీయుతులు కె. యల్. నారాయణరావు, పెట్లూరు గోవిందరెడ్డి, కాసా గురవయ్యగారలు ఎన్నికయ్యారు. —— —మా. వి.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 66 of 1958.

రాగి చిన్నయ్య ... —వాది.
తిప్పన వెంకటసుబ్బయ్య —ప్రతివాది.

యీ వెంబడిలోని వాదిపేటికి ప్రతివాది 4–4–1955 తేదిన వ్రాసియిచ్చియుండు ప్రోనోటు అసలు వడ్డీ రూ 237–50 న. పైసలు రాబట్టుకొనుటకుగాను వాది యీ దావాను తెచ్చియుంటున్నందుగాన ప్రతివాది అయిన నీకు ఏదైనా ఆక్షేపణలున్నయెడల 16–8–58 తేది పగలు 11 గం॥కు పై కోర్టువారికి మనవి చేసుకోవలయునని తెలుపడమైనది.

—డి. వి. రమణయ్య - వాదిఅడ్వొకేటు.


కుష్ఠు బొల్లి
సర్వమేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి&కో
(శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు : గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి నెల్లూరు



పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో నయము -
24 బిళ్లల సీసా రూ. 1–50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

సంతృప్తిని సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు



గుంటూల వెంకటసుబ్బారెడ్డి అండ్‌సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు